వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

సోమవారం 21 ఆగస్టు 2023


## కోదండరాముని దర్శించుకున్న రాష్ట్ర సమాచార కమీషనర్ జనార్ధన్



కోదండరామాలయంలో కమీషనర్ జనార్ధన్

ఒంటిమిట్ట, ఆగస్టు20, ప్రభాతవార్త:

ఒంటిమిట్టలోని కోదండరామాలయాన్ని ఆదివారం ఉదయం రాష్ట్ర సమాచార కమీషన్ కమీషనర్ కట్టా జనార్ధన్ సందర్శించారు. ఈ సందర్భంగాఆలయ అర్చకులు వీణరాఘవాచార్యులు, శ్రావన్‌కుమార్‌లు ఆయనకు స్వాగతం పలికి ఆలయమర్యాదలు చేశారు. ఈసందర్భంగా కమీషనర్ స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలునిర్వహించారు. ఆలయ చరిత్ర గురించి అర్చకులు తెలియజేశారు. ఆలయంలో శిల్ప సంపద అద్భుతంగావుందని కోనియాడారు. ఆనంతరంతీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ మాదవిలత, యస్ఐ మదుసూదన్‌రావు,డిప్యూటీ ఈఓనటేష్‌బాబు,సూపరింటెండెంట్ వెంకటేశయ్య, ఇన్‌స్పెక్టర్ ధనుంజయ,హెడ్‌కానిస్టేబుల్ మదు, యస్‌బి కానిస్టేబుల్ సుబ్బారెడ్డి, ఆలయ ఆదికారులు తదితరులుపాల్గోన్నారు.

## తెదేపా కార్యాలయంలో సమావేశం..



జమ్మలమడుగు, ఆగస్టు 20, ప్రభాతవార్త:

జమ్మలమడుగు తెదేపా కార్యాలయంలో తొగటవీర క్షత్రియులు, పద్మశాలీలు, దేవాంగులు, చేనేత కార్మికులతో సమావేశం ఏర్పాటు చేశారు. తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి చదిపిరాళ్ల భూపేష్ సుబ్బరామిరెడ్డి మాట్లాడుతూ కడప జిల్లా జమ్మలమడుగు నియోజకవర్గంలో సుమారు 40వేల మంది చేనేత మరియు అనుబంధ వృత్తులపైన జీవనం సాగిస్తున్నారు. 2024లో టీడీపీ ఎలక్షన్ మేనిఫెస్టో్లో చేనేత కార్మికుల కోసం ప్రత్యేకకార్పొరేషన్ ఏర్పాటు చేస్తామన్నారు.ఈ సందర్భంగా చేనేత కార్మికులు మాట్లాడుతూ చేనేత కార్మికుల ప్రతి ఇంటికి 200 యూనిట్లు ఉచిత కరెంటు ఇవ్వాలని కోరడం జరిగింది. ఈ సందర్భంగా వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో చేనేత సాధికార కమిటీ రాష్ట్ర కన్వీనర్ చక్రదర్, మైలవరం పెద్దముడియం, జమ్మలమడుగు మండలాల చేనేత కార్మికులు పాల్గొన్నారు.

### అదును దాటుతోంది...! సాగు తగ్గుతోంది...!!

# ఆందోళనలో అన్నదాతలు...!!!

రాయచోటి, ఆగస్టు 20 ప్రభాతవార్త :

ఒకప్పుడు రైతే రాజు అనే నానుడి ప్రముఖంగా వినిపించేది. ఎందుకంటే రైతు ఎవరు కింద పని చేయకుండా తనకున్న భూమిలో సాగు చేసుకుంటూ రాజులా బతుకుతాడని దాని అర్థం. అయితే ప్రతి సంవత్సరం పెరుగుతున్న సాగు ఖర్చులు, ప్రకృతి వైపరీత్యాలతో దిగుబడి రాకపోవడం పంటలకు గిట్టుబాటు ధరలు లేక రైతులు అప్పుల పాలవుతున్నారు. పెట్టుబడి పెట్టి ఆర్థిక ఇబ్బందులు పడే కంటే సాగును వదిలేసి వేరే పనులు చేసుకోవడం మేలని వ్యవసాయాన్ని వదిలేస్తున్నారు. కొందరు ఉన్న భూమిని అమ్మేస్తున్నారు. దీంతో ప్రతి సంవత్సరం సాగు విస్తీర్ణం తగ్గుతుంది కాగా కొన్ని భూముల్లో రియల్ ఎస్టేట్ వెంచర్లు వెలుస్తున్నాయి కర్షుడు చావుకు కారణాలు ఎన్నో అన్నట్లు సాగు తగ్గదలకు ఎన్నో కారణాలు ఉన్నాయి. వ్యవసాయం రైతులకు భారంగా మారుతుంది ఏటా అతివృష్టి అనావృష్టి భారీ పెట్టుబడి ఖర్చులు దిగుబడులు పడిపోవడం పెట్టుబడులు కూడా రాకపోవడం దాంతో రైతులు అప్పుల ఊబిలోకి కూరుకుపోవడం పంట పండించిన మద్దతు ధర లేకపోవడం వంటి కారణాలతో రైతులు సాగును వదిలి వేరే పనులు చేసుకుంటున్నారు. జిల్లాలో ప్రస్తుతం ప్రత్యామ్నాయ పంటల కోసం రైతులు ఎదురుచూస్తున్నారు అయినా వర్షం చుక్క కనిపించడం లేదు ఏ పంట సాగు కైనా భారీగానే వ్యయం అవుతుంది. వరి విత్తనాల నుంచి ఎరువులు పురుగుల మందులు కూలీలు ఇతరత్రా ఖర్చులు కలిపి ఎకరాకి సుమారు 30 నుంచి 50 వేల వరకు పెట్టుబడి అవుతుంది వ్యవసాయం అంటే భయపడే పరిస్థితి ఏర్పడిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. యాంత్రికరణ సాగుకు అవసరమైన పెట్రోల్ డీజిల్ ధరలు పెరగడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. చాలామంది రైతులు ట్రాక్టర్లు వినియోగిస్తున్నారు డీజిల్ పెట్రోల్ ధరలు పెరుగుతుండడంతో ట్రాక్టర్ల బాడుగలు కూడా పెంచేశారు. దుక్కి చేయడం మొదలు పంట కోత వరకు మందులు పిచికారి తదితర పనులు యంత్రాలతో చేస్తున్నారు పెరుగుతున్న పెట్రోల్ డీజిల్ ధరలతోనూ రైతులకు అదనపు భారంగా మారుతున్నాయి. చిన్న సన్న కారు రైతుల పరిస్థితి అగమ్య గోచరంగా మారింది పెట్టుబడి ఖర్చులు భరించలేక చిన్న సన్న కారు రైతులు సాగుకు ఆసక్తి చూపడం లేదు దీంతో ప్రతి సంవత్సరానికి సంవత్సరానికి సాగు విస్తీర్ణం తగ్గుతూ వస్తుంది.

**సాగుకు వర్షం దెబ్బ**

అన్నమయ్య జిల్లాలో ప్రస్తుత ఖరీఫ్ సీజన్ కు సాధారణ విస్తీర్ణం 82,589 హెక్టార్లు అయితే వర్షాభావ పరిస్థితులతో 25 వేల



హెక్టార్లో మాత్రమే పంటలు వేశారు ఈ సంవత్సరం పొలంబడి క్షేత్రాలను 47కే పరిమితం చేశారు. గత సంవత్సరం 245 పొలంబడి కేంద్రాలు ఉండేవి రైతులకు జీవన ఎరువులు రాయితీపై ఇవ్వాల్సి ఉంది రాష్ట్ర ఆర్థిక పరిస్థితి సక్రమంగా లేకపోవడంతో పూర్తిస్థాయిలో అమలు చేయలేదు ఈసారి సాగు విస్తీర్ణం తగ్గదలకు వర్షం కూడా ఓ కారణంగా మారింది వానాకాలం సీజన్ ప్రారంభమై మూడు నెలలు దాటిన సరిపడ వర్షాలు కురవలేదు చిన్నపాటి వర్షాలకు విత్తిన విత్తనాలు దుక్కుల్లోనే మాడిపోయాయి దీంతో మళ్ళీ కొందరు విత్తనాలు విత్తినప్పటికీ చాలావరకు నష్టపోవడంతో అలాగే వదిలేశారు.

**రైతుకు విత్తనాల భారం...**

గతంలో రైతులు తమ పొలంలో లేదా సమీప గ్రామాల్లో పండించిన మంచి పంట నుంచి విత్తనాలను సేకరించుకునేవారు ఈ పరిస్థితి ప్రస్తుతం పూర్తిగా మారింది ప్రభుత్వమే కొత్త పరిశోధన చేస్తున్నట్లు వాటితో పంట సాగు చేస్తే ఎక్కువ దిగుబడి వస్తుందని ప్రచారం చేస్తుంది. పరిశోధన అనంతరం వేసిన మొదటి రకం విత్తనం దిగుబడికి అదే విత్తనం మూడో పంట కాలానికి దిగుబడి సగానికి సగం తగ్గుతుంది ప్రతి సంవత్సరం కొత్త విత్తనాల పరిశోధన జరగదు. పరిశోధనల మీదే ప్రభుత్వాలకు శ్రద్ధ లేదు. ఈ పరిస్థితిని బహుళ జాతి కంపెనీలు ఉపయోగించుకుంటున్నాయి తమ విత్తనాల వ్యాపారాన్ని విస్తరించుకుంటున్నాయి రైతులు ప్రతి సంవత్సరం కొత్త విత్తనాలు కొంటుండడంతో విత్తన ఖర్చు సైతం భారీగా పెరుగుతుంది.

**యంత్రాల వినియోగం...**

వ్యవసాయంలో యంత్రాల వినియోగం పెరిగింది ఇందులో కొన్ని ప్రయోజనాలు ఉన్నాయి అయితే పెట్టుబడి ఖర్చులు పెరుగుతున్నాయి గతంలో పశువులపై ఆధారపడి వ్యవసాయం చేసేటప్పుడు ఒకసారి పశువులు కొనడానికి ఖర్చు చేస్తే చాలా సంవత్సరాల వరకు వ్యవసాయ పనులు సాగేవి మేత వాటి నిర్వహణ మాత్రమే ఉండేది ప్రస్తుతం ఆ పరిస్థితి కనిపించడం లేదు ట్రాక్టర్లు యంత్రాలు పెరిగిపోయాయి. భూమి దుక్కి నుంచి కోతల వరకు ఎకరాలు గంటల ప్రాతిపదికగా ఖర్చు చేసే పరిస్థితి వచ్చింది వీటికై ఖర్చు ఏ రోజుకు ఆరోజే నగదు రూపంలో చెల్లిస్తున్నారు. ఇందుకోసం చేతిలో నగదు ఉండాలి. ఇది లేని వారికి రెండు మార్గాలు మాత్రం ఉన్నాయి. ఒకటి అప్పు చేయడం రెండు సాగు చేయకుండా వదిలేయడం అలాగే గతంలో పేద మధ్యతరగతి రైతులు ఒకరికి ఒకరు బదులుగా పొలాలలో పనులు చేసుకునేవారు దీనివల్ల పెట్టుబడి ఖర్చులు తగ్గేవి యంత్రాలు వచ్చిన తర్వాత ఈ అవకాశం లేకుండా పోయింది

**పెరుగుతున్న ఎరువుల పురుగు మందల ధరలు...**

ప్రతి సంవత్సరం ఎరువులు పురుగుమందుల ధరలు పెరుగుతూనే ఉన్నాయి. ఐదు సంవత్సరాల క్రితం డిఏపి 50 కిలోల బస్తా 450 ఉండేది ప్రస్తుతం 1200కు పెరిగింది అలాగే పురుగుమందుల ధరలు ఆరేళ్లలో 180 శాతం పెరిగాయి. బయోమందులు ధరలు పెరుగుతూనే ఉన్నాయి. ఇలా ఉండగా చిన్న సన్నకారు రైతులు సబ్సిడీపై ట్రాక్టర్లు రోటోవేటర్లు నాగళ్ళు పవర్ స్ప్రేలు తదితర యంత్రాలను రాయితీపై అందించేది ప్రస్తుతం అర కోర అందజేస్తున్నట్లు రైతులు తెలిపారు. ప్రతికూల వాతావరణంతో సాగు తగ్గిపోయిందని వ్యవసాయ అధికారులే తెలుపుతున్నారు. రైతులకు ప్రత్యామ్నాయ పంటలు వేసుకోవాలని కోరుతున్నారు.

## నేటితో ఓటరు వెరిఫికేషన్ రీసర్వే పూర్తి



ఓటరు వెరిఫికేషన్‌పై స్వయంగా పరిశీలిస్తున్న ఆర్‌డిఒ జి.రామక్రిష్ణారెడ్డి

రాజంపేట అర్బన్, ఆగస్టు 20 ప్రభాతవార్త

గత నెల రోజులుగా ఎన్నికల కమిషన్ ఆదేశాలతో జరుగుతున్న ఓటరు వెరిఫికేషన్ గడువు నేటితో ముగియనుంది. జులై 21 నుంచి జరుగుతున్న రీ సర్వే ఆగస్టు 21 నాటికి పూర్తి చేయాలని ఎన్నికల కమిషన్ ఆదేశించింది. ఈ మేరకు రాజంపేట నియోజకవర్గంలో వెరిఫికేషన్ కార్యక్రమాన్ని ముమ్మరంగా చేపట్టారు. బూత్ లెవల్ అధికారులతో నియోజకవర్గ ఎన్నికల అధికారి, ఆర్‌డిఒ జి.రామక్రిష్ణారెడ్డి ర్యాండమ్ పరిశీలన కూడా చేశారు. నందలూరు మండలంలో స్వయంగా బూత్‌లెవల్‌లో వెరిఫికేషన్‌ను పరిశీలించారు. బిఎల్ ఒలకు వెరిఫికేషన్‌పై సలహా కూడా ఇచ్చారు. అంతేగాకుండా నెల రోజుల్లో 3 సార్లు రాజంపేటలో రాజకీయపక్షాల నేతలతో సమావేశం నిర్వహించారు. బిఎల్‌ఒలతో పాటు రాజకీయ పక్షాలను బూత్‌లెవల్ అసిస్టెంట్‌లను కూడా నియమించుకుని వెరిఫికేషన్‌లో పాల్గొనాలని కోరారు. దీనివల్ల బిఎల్‌ఒలకు సమాంతరంగా బిఎల్‌ఎలు సర్వేలో పాలు పంచుకున్నట్లయితే భవిష్యత్తులో సర్వేపై రాజకీయ పక్షాలు ఆరోపణలు చేయకుండా కూడా జాగ్రత్తలు తీసుకున్నారు. బిఎల ఒలకు వెరిఫికేషన్‌పై విస్పష్టమైన ఆదేశాలను ఇచ్చారు. ఎటువంటి పరిస్థితుల్లో ఓటర్ల తొలగింపు, మార్పులు చేర్పులపై ఎన్నికల కమిషన్ నిబంధనలు తు.చ తప్పకుండా పాటించాలని ఆదేశించారు. నిష్పక్షపాతంగా పనిచేయకపోతే ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని కూడా హెచ్చరించారు. ప్రధానంగా ఏకపక్షంగా ఎక్కడ వ్యవహరించినా బాధ్యత తీసుకోవాల్సి వస్తుందని వార్నింగ్ ఇచ్చారు. దీంతో బిఎల్ఒలు కూడా వెరిఫికేషన్ విషయంలో నిజాయతిగా పనిచేసేందుకు అవకాశం ఏర్పడిందని చెప్పవచ్చు. అంతేగాకుండా మండల స్థాయిలో తహాశిల్దారులకు కూడా ఎప్పటికప్పుడు బిఎల్‌ఒల నివేదికలు అప్‌లోడ్ చేయడం సమాచారాన్ని ఆన్‌లైన్‌లో పొందుపరచడంపై బూత్ స్థాయితో పాటు సచివాలయం, మండల స్థాయిలో నివేదికలను సిద్ధం చేయించారు. దీనికితోడు జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్ వారంలో ఒకసారి కార్యాలయ పనివేళలు ముగిసిన తర్వాత కాన్ఫరెన్స్‌లో ప్రత్యక్షంగా తహాశిల్దారులతో పాటు బూత్ లెవల్ అధికారులకు దిశ నిర్దేశం చేశారు. బిఎల్‌ఒల సమాచారం, మండల ఎన్నికల డిటిలు పంపిన నివేదికల్లో తేడా ఉన్నట్లయితే కఠినంగా మాట్లాడారు. ఈ తేడా వల్ల అనుమానాలకు ఆస్కారం ఏర్పడుతుందని హెచ్చరించారు. సర్వేను ఆషామాషీగా తీసుకోవద్దని పదే పదే తహాశిల్దారులను హెచ్చరిస్తూ వచ్చారు. ఈ నేపథ్యంలో ఓటరు వెరిఫికేషన్ కార్యక్రమం పొడిగిస్తారా లేదా అన్నది నేడు తెలియనుంది. నియోజకవర్గంలోనే కాకుండా జిల్లా వ్యాప్తంగా వెరిఫికేషన్ పూర్తిస్థాయిలో కొలిక్కి రాలేదు. ఈ నేపథ్యంలో ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో వేచి చూడాల్సి ఉంది.

## ఆగి ఉన్న లారీని కారు ఢీ

### ప్రమాదంలో ముగ్గురు మృతి



కడప, ఆగస్టు 20 ప్రభాతవార్త

మండల కేంద్రమైన చెన్నూరులో కడప-కర్నూలు జాతీయ రహదారిలో హైవేపో ఉన్న ఆంధ్ర స్పెస్ హోటల్ వద్ద ఆగివున్న లారీని కారు ఢీకొనడంతో ఇద్దరు అక్కడికక్కడే మృతిచెందగా మరోకరు చికిత్స పొందుతూ మృతి చెందారు. వివరాలు ఇలా ఉన్నాయి. తిరుపతి నుండి హైదరాబాదుకు కారులో ప్రయాణం చేస్తున్న కృష్ణా, ఇద్దరు పిల్లలు, భార్య, అత్తాలు ప్రయాణం చేస్తున్నారు. ఇటీవల తిరుపతిలో కృష్ణా తండ్రి మృతి చెందగా వాటి కార్యక్రమాల అనంతరం తిరుగు ప్రయాణంలో చెన్నూరు వద్ద ఆదివారం రోడ్డు ప్రమాదం జరిగింది. ఆగి ఉన్న లారీని కారు ఢీకొనడంతో క్రిష్ణా (41), కుమారుడు (15), అక్కడికక్కడే మృతి చెందారు. గాలయపాఆలైన కుమార్తె, భార్య, అత్తాను చికిత్స నిమిత్తం 108లో రిమ్స్‌కు తరలించగా చికిత్స పొందుతూ అత్త మృతిచెందింది. రోడ్డు ప్రమాద విషయాన్ని తెలుసుకొని చెన్నూరు ఎస్.ఐ. శ్రీనివాసుల రెడ్డి సంఘటనా స్థలానికి చెరుకొని ఆగి ఉన్న ట్రాఫిక్‌ను క్లియర్ చేసి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

## ఎమ్మెల్యే అహంకారానికి వార్డు ఎన్నికల ఫలితాలే నిదర్శనం

### టిడిపి ఇన్‌చార్జి జి.వి. ప్రవీణ్ కుమార్ రెడ్డి




ప్రొద్దుటూరు, ఆగస్టు 20, ప్రభాతవార్త

ప్రొద్దుటూరు నియోజకవర్గంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా జరిగిన గ్రామ వార్డు సభ్యుల ఎన్నికలలో ఎమ్మెల్యే రాచమల్ల శివప్రసాద్ రెడ్డి అహంకారానికి గ్రామ వార్డు ఫలితాలే నిదర్శనమని టిడిపి ఇన్చార్జ్ జీవి ప్రవీణ్ కుమార్ రెడ్డి ఎద్దేవా చేశారు. ఆదివారం స్థానిక టిడిపి కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ అధికారం అంగబలం అవినీతి సొమ్మును విచ్చలవిడిగా పంపిణీ చేసినా కొత్తపల్లె పంచాయతీ పరిధిలోని 13వ వార్డు ప్రజలు ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి అభ్యర్థి ఓటమి చెందడం ఎమ్మెల్యే రాచమల్లు అహంకారానికి నిలువెత్తు నిదర్శనం అన్నారు. గత పత్రిక సమావేశాలలో ఏ రాజకీయ పార్టీ అయినా డబ్బు ఎంత పంపిణీ చేస్తే అంతే తాను కూడా పంపిణీ చేస్తానని ప్రజలకు ఎక్కువ డబ్బు పంపిణీ చేసి గెలిచానన్న అప్రఖ్యాతిని మూటకట్టుకోవడం తనకి ఇష్టం లేదన్న ఎమ్మెల్యే రాచమల్లు కొత్తపల్లి పంచాయతీలో విచ్చలివిడిగా డబ్బు పంపిణీ చేసినా ఓటమి చవిచూశాడన్న అపఖ్యాతిని సొంతం చేసుకున్నాడని విమర్శించారు. ప్రొద్దుటూరు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీని భూస్థాపితం చేస్తానని తన ప్రాణం ఉన్నంత వరకు టిడిపి జెండా ఎగరనివ్వనని ప్రగల్భాలు పలికిన ఎమ్మెల్యే గ్రామ వార్డు ఎన్నికలలో రాజుపాలెం తొమ్మిదవ వార్డు సభ్యునిగా టిడిపి మద్దతుతో విజయం సాధించడం పై ఏమి సమాధానం చెప్తారని ప్రశ్నించారు ఇప్పటికైనా మీ అహంకార ధోరణి మార్చుకొని ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు నెరవేర్చి ప్రజల అభిమానం పొందాలని ఆయన హితవు పలికారు. ఈ సమావేశంలో టిడిపి పట్టణ అధ్యక్షులు ఇవి సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ కొత్తపల్లి పంచాయతీ 13వ వార్డు ప్రజలు ఎమ్మెల్యే రాచకొండ శివప్రసాద్ రెడ్డికి షాకిచ్చారని ఇప్పటికైనా ఎమ్మెల్యే అహంకారపూరితమైన వ్యాఖ్యలు మానుకొని ప్రజాసేవలో నిమగ్నమై ప్రజాభిమానం పొందాలని ఆయన హితవు పలికారు ఈ సమావేశంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ జబీఉల్లా తాటి శ్రీనివాస యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## గడప గడపకు మన ప్రభుత్వంలో ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి



సంబేపల్లె ఆగస్టు 20, ప్రభాతవార్త

మండలంలోని రౌతుకుంట గ్రామ సచివాలయ పరిధిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎంఎల్‌ఏ శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రౌతు కుంట గ్రామం సంక్షేమ పథకాల పంట కు నిలయంగా మారింది. జగనన్న ప్రభుత్వంలో ప్రతి ఇంటా సంక్షేమ పథకాలు తట్టాయి. రాయచోటి నియోజక వర్గంలో ఎంఎల్‌ఏ శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వ హిస్తున్న గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమానికి ప్రతి ఊరిలోనూ జోరుగా కొనసాగుతోంది. ఈ క్రమంలో ఆదివారం సంబేపల్లె మండలం రౌతుకుంట గ్రామ సచివాలయ పరిధిలో ఉదయం 6 గంటలకే గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమాన్ని డీసీఎంఎస్ మాజీ చైర్మన్ ఆవుల విష్ణువర్ధన్ రెడ్డి, ఎంపిపి అవుల నాగశ్రీ లక్ష్మి, జెడ్ పి టిసి గొర్ల కవిత, ప్రభాకర్ రెడ్డి, మాజీ జెడ్ పి టి సి గొర్ల ఉపేంద్రా రెడ్డి,గొర్ల రమేష్ రెడ్డి, సర్పంచ్ హాసీనా, ఎంపిటిసి భద్రయ్య, నూర్, వేణుగోపాల్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి,మాజీ సర్పంచ్ బయన్న, మండల జెసిఎస్ కన్వీనర్ వడ్డీ వెంకట రమణా రెడ్డి లతో కలసి శ్రీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు. బోయపల్లె, దిన్నెమీదపల్లె, వంగిమల్లవాండ్ల పల్లె, దుర్గం హరిజన వాడ, కుంట క్రిందపల్లె లలో శ్రీకాంత్ రెడ్డి ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలను వివరిస్తూ, ప్రజా సమస్యలుపై ఆరా తీస్తూ, ప్రజలుతో మమేకమయ్యారు. ఇంటింట శ్రీకాంత్‌రెడ్డికి అపూర్వ ఆదరణ లభించింది. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ నూతన ఒరవడితో జగన్ పాలన సాగుతోందన్నారు. సచివాలయ, వాలంటరీ వ్యవస్థలతో ప్రజల చెంతకు పాలన అందిస్తున్నారన్నారు. జగన్ పాలన ఆదర్శంగా, పారదర్శకంగా కొనసాగుతోందన్నారు.

## సచివాలయ వ్యవస్థతోనే గ్రామ స్వరాజ్యం

### ఎమ్మెల్యే రఘురామిరెడ్డి



బి.మఠం. ఆగస్టు 20 ప్రభాతవార్త

ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఏర్పాటు చేసిన సచివాలయ వ్యవస్థతో గ్రామ స్వరాజ్యం ఏర్పడిందని మైదుకూరు శాసనసభ్యులు శెట్టిపల్లి రఘురామి రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని దిగువ నెల్లటూరు గ్రామంలోనీ సచివాలయమును మైదుకూరు ఎమ్మెల్యే రఘురామిరెడ్డి నియోజకవర్గం సమన్వయ కర్త శెట్టిపల్లి నాగిరెడ్డిలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2019లో వైఎస్ జగన్ ముఖ్యమంత్రి అయ్యాక గ్రామ సచివాలయ వ్యవస్థ ఏర్పాటు చేశారన్నారు. ప్రజలు అప్పుడు ఏ సర్టిఫికేట్ కావాలన్నా మండలానికి ఇతర ప్రాంతానికి వెళ్లాల్సిన వస్తుండేది ఇప్పుడు ప్రజలకు అందుబాటులోనే ఉండి సచివాలయం అన్ని విధాలుగా ఉపయోగపడుతుందని. వైద్య పరీక్షల కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం వచ్చిండేది ఇప్పుడు అందుబాటులో విలేజ్ క్లినిక్ ద్వారా ప్రజలకు 40 రకాల వైద్య పరీక్షలు అందుబాటులో తెచ్చారన్నారు. ఆయన అన్నారు. వైఎస్ఆర్సిపి ప్రభుత్వం ఏర్పడ్డాక సీఎం జగన్మోహన్ రెడ్డి అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి కుల మతాలు పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలను అందిస్తున్నారన్నారు. చంద్రబాబు హాయంలో అభివృద్ధి సంక్షేమం ఉండేది కాదన్నారు నీరు చెట్టు కింద కోట్ల రూపాయలు ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారని జన్మభూమి కమిటీల ద్వారా పచ్చ చొక్కాలు వారికి పింఛన్లు పక్కా ఇల్లు మంజూరు చేశారని ఆరోపించారు అందుకే ఇప్పుడు ప్రజలు వద్దకు టిడిపి వాళ్లు వెళ్లలేక ఉన్నారన్నారు. డాక్రా రుణాలను డ్వాక్రా మహిళలను చంద్రబాబు మోసం చేస్తే వైఎస్ జగన్ వడ్డీతో సహా డాక్రాలను చెల్లిస్తున్నారన్నారు ప్రజలను ఒకటే అడుగుతున్నామని వారి కుటుంబానికి వారి ప్రాంతానికి వైఎస్ఆర్సిపి ప్రభుత్వం లోని మేలు జరిగిందంటే సీఎం జగన్ మోహన్ రెడ్డిని మరోసారి ఆదరించాలని కోరుతూన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి రామ గోవిందరెడ్డి మండల అధ్యక్షుడు వీరనారాయణరెడ్డి. జిల్లా సమగ్ర అధికారి అంబవరపు ప్రభాకర్ రెడ్డి వైఎస్ఆర్సిపి మండల వైఎస్సార్సీపీ అధ్యక్షుడు రత్న కుమార్ యాదవ్ మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీమన్నారాయణ రెడ్డి మార్కెట్ యాడ్ డైరెక్టర్ సచివాలయం కాంట్రాక్టర్ మన్యం శంకర్ రెడ్డి సొసైటీ చైర్మన్ సుబ్బారెడ్డి ఎస్సై విద్యాసాగర్ సర్పంచ్ మన్యం భార్గవి రెడ్డి యల్లటూర్ శివారెడ్డి బోలా శ్రీనివాసులు ఎంపీటీసీలు సర్పంచ్ లు వైఎస్ఆర్సిపి నాయకులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అనర్హులకు ప్రభుత్వ పథకాలు

పుల్లంపేట, ఆగస్టు 20 ప్రభాతవార్త

పుల్లంపేట మండలం టి.కమ్మపల్లె పంచాయతిలో అనర్హులకు ప్రభుత్వ పథకాలు అందినట్లు ఆ పంచాయతిలో ప్రజలు అంటున్నారు. పంచాయతిరాజ్ కొన్ని గ్రామాల్లో అమ్మఒడి, ఇంకా పలురకాల ప్రభుత్వ పథకాల్లో అనర్హులను చేర్చి వారికి ప్రభుత్వ సొమ్ము మంజూరైన తర్వాత వారి నుంచి కమీషన్ల రూపంలో దండుకొంటూ వేలాది రూపాయలు అక్రమంగా ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేయడం జరుగుతుందని పలువురు ఆరోపిస్తున్నారు. ఈ పంచాయతిలో సచివాలయంతో పాటు కొందరు వాలంటీర్‌లు కూడా ఈ పథకాలను దుర్వినియోగం చేయడంలో ముందున్నట్లు సమాచారం. లంచం రూపంలో తీసుకొని వీరి ద్వారా అనర్హులకు ప్రభుత్వ పథకాలను మంజూరు చేయించడం ఇక్కడ వెన్నతో పెట్టిన విద్య అని కూడా పేర్కొంటున్నారు. ఈ విషయంలో టి.కమ్మపల్లె పంచాయతిలోని అన్ని గ్రామాల్లోను ప్రభుత్వ పథకాలు ఎవరెవరికి మంజూరవుతున్నాయనే విషయాలపై పూర్తిస్థాయిలో ఉన్నతాధికారుల ద్వారా విచారణ జరిపిస్తే ఈ బాగోతం బయట పడుతుందని అంటున్నారు. ఏది ఏమైనా దాదాపు 30 శాతం పైబడిన సొమ్ము ను వీరు తీసుకుంటూ అనర్హ లబ్దిదారుడు మిగిలిన సొమ్ము ను తీసుకోవడం జరుగుతుందని, ఈ విషయాలన్నింటిపైన సమగ్ర విచారణ జరిపిస్తే ఇందులో లొసుగులు బయట పడే అవకాశాలు మెండుగా ఉన్నాయని కూడా పేర్కొంటున్నారు. ఒకే కుటుంబంలో 10 ఎకరాలు ఉన్న ఆ కుటుంబంలో రేషన్‌కార్డును వేరు పరుచుకుని వృద్ధులుగా ఉన్నవారిని ఒకళ్లుగా పెట్టుకొని కూడా మండలంలో చాలా గ్రామాల్లో ఈ విధంగా దుర్వినియోగం చేస్తున్నారని కూడా సమాచారం. వృద్ధాప్య, వితంతు తదితర పింఛన్లు పొందే వారి కుటుంబాల్లో ఇటీవల కాలంలో రేషన్‌కార్డును వేరుపరుచుకుని కొత్త రేషన్‌కార్డులు పొందిన వారి వివరాలను సేకరించుకుని విచారణ చేస్తే మండలంలో చాలా చోట్ల ఈ బండారం కూడా బయటపడే అవకాశాలు మెండుగా ఉన్నాయని పలువురు అంటున్నారు. ఏది ఏమైనా మండలంలో లోపాయికారిగా చాపకింద నీరులా ఈ విధంగా ప్రజాధనం దుర్వినియగమవుతుందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంలో జిల్లా కలెక్టర్ చొరవ చూపి పుల్లంపేట మండలంతోపాటు టి.కమ్మపల్లె పంచాయతిలోను, పూర్తిస్థాయి బయట ప్రాంతాల ఉన్నతాధికారులతో విచారణ జరిపిస్తే ఇక్కడ అవకతవకలు జరిగాయనే విషయం బయట పడే అవకాశం మెండుగా ఉందనేది నేడు బయట పడుతుందని పలువురు ప్రజలు కోరుకుంటున్నారు.

## రాబోయే ఎలక్షన్లలో టిడిపి జెండా ఎగరవేస్తాం

### టిడిపి రాష్ట్ర నాయకుడు సిఎం సురేష్ నాయుడు



ప్రొద్దుటూరు అర్బన్, ఆగస్టు 20 ప్రభాతవార్త :

రాబోవు ఎన్నికలలో టిడిపి జెండా ఎగరడం ఖాయమని టిడిపి రాష్ట్ర నాయకుడు సీఎం సురేష్ నాయుడు తెలిపారు. ఆదివారం స్థానిక పిఎస్ఆర్ కళ్యాణ మండపంలో మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా శనివారం జరిగిన పంచాయితీ ఉప ఎన్నికల్లో వైసిపి పార్టీ ఎన్ని దురాగాతాలకు పాల్పడిన టిడిపి అభ్యర్థులు అధిక సంఖ్యలో గెలుపొందడం టిడిపి పార్టీకి శుభపరిణామం అన్నారు. ప్రొద్దుటూరులో ఎమ్మెల్యే రాచమల్లో శివప్రసాద్ రెడ్డి అహంకారంతో ప్రతిపక్ష పార్టీలను తూలనాడడం, టిడిపి రాష్ట్ర నాయకులైన నారా చంద్రబాబు నాయుడు, లోకేష్ పై పరుష పదజాలం వాడడం, టిడిపిని భూస్థాపితం చేస్తాం అనడం ఇప్పటికైనా తగ్గించుకొని పెద్దలను గౌరవించడం ఇవ్వడం నేర్చుకోవాలన్నారు. కొత్తపల్లి పంచాయతీలోని 13వ వార్డులో వైయస్సార్ పార్టీ ఓడిందా లేక రాచమల్లు ఓడాడా తెలపాలన్నారు. తన దగ్గర డబ్బు ఉంది కదా ఎక్కువ ఇస్తే నన్నే నమ్ముతారు, తర్వాత నా వారసుడు కూడా డబ్బులతోనే రాజకీయం చేస్తారని అనుకోవడం పొరపాట న్నాడు. ఓటుకు వేలకు వేలు పంచినప్పటికీ కొత్తపల్లి పంచాయతీ 13వ వార్డులో పరాజయం పాలు కావడం ఆయనకు చెంపపెట్టు అన్నారు. టిడిపి పై ప్రజలు ఏ విధంగా అభిమానం చూపారో ఇకనైనా రాచమల్లు తెలుసుకోవాలన్నారు. టిడిపి రాష్ట్ర కార్యదర్శి ముక్తియార్ మాట్లాడుతూ ఎమ్మెల్యే రాచమల్లు దురహంకారం వల్లనే ప్రజలు ఎన్నికల్లో తిరస్కరించారని, ఆయన ఇకనైనా డబ్బు రాజకీయాలు మానుకొని అభివృద్ధి వైపు దృష్టి సారిస్తే మంచి పేరు వస్తుందన్నారు. ఈ సమావేశంలో బీసీ నాయకుడు బొర్రా రామాంజనేయులు, తెలుగు యువత జిల్లా కార్యదర్శి నల్లబోతుల నాగరాజు, వెలువలి పద్మనాభరెడ్డి పాల్గొన్నారు.


రోడ్ల విస్తరణ పెండింగ్ నిధులు విడుదల IVలో

భవిష్యత్తు గ్యారంటీ తెలుగుదేశం పార్టీ..!! IVలో

## రాష్ట్ర ఉర్దూ అకాడమీ డైరెక్టర్‌చే ఆయిషాకు సన్మానం

మదనపల్లె, ఆగస్టు 20 ప్రభాతవార్త :



ఏపిపిఎస్‌సి పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించి డిప్యూటీ కలెక్టర్‌గా ఎంపికైన ఆయిషా ను రాష్ట్ర ఉర్దూ అకాడమి డైరెక్టర్ అబ్దుల్‌కలీమ్‌చే సన్మాన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయిషా సక్సెస్ ప్రతి విద్యార్థికి స్ఫూర్తిదాయకం కావాలని సూచించారు. ఉర్దూ అకాడమీ కంప్యూటర్ శిక్షణా కేంద్రంలో ఏపిపిఎస్‌సి విజేత ఆయిషాకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. మదనపల్లెకు చెందిన ఆయిషా డిప్యూటి కలెక్టర్‌గా ఎంపిక కావడం పట్టణానికే కాదు జిల్లాకే గర్వకారణమన్నారు. ఆయిషా మాట్లాడుతూ విద్యార్థులు ఒక లక్ష్యా న్ని నిర్ధేశించుకొని ఆ దిశగా పట్టుదలతో కృషి చేస్తే ఏది అసాధ్యం కాద న్నారు. ఆధునిక అంశాలకు సంబంధించిన సమాచారాన్ని తెలుసుకొంటూ పరీక్షల్లో పోటీ పడేందుకు సన్నద్ధం కావాలన్నారు. రాష్ట్ర హాజ్ కమిటీ డైరెక్టర్ ఖాదర్‌బాషా, వక్స్‌బోర్డు కమిటీ ఛైర్మెన్ కరీముల్లా, ఉర్దూ అకాడమి కేంద్రం అభివృద్ధి కమిటీ ఛైర్మెన్ ముబీనా, ఆయిషా తల్లిదండ్రులు అహ్మద్‌బాషా, గౌసియాలను పుచ్ఛ గుచ్చాలతో సన్మానించారు. కార్యక్రమంలో మైనార్టీ నాయకులు ఇనయ తుల్లా, సలీమ్, ఉర్దూ అకాడమి సిటిసి ఇన్‌చార్జ్ షరీఫ్, గ్రందాలయాధికారి వాజీద్, సిబ్బంది షౌకత్‌హుస్సు న్, ఖాజా మొహియుద్దీన్, ముజీబ్, రఫి, ఫయాజ్, మౌలానా, కంప్యూటర్ శిక్షణ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు రాయితీపై ఉలవులు

### రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం : శివశంకర్‌రెడ్డి

కురబలకోట, ఆగస్టు 20 ప్రభాతవార్త :



రైతుల ఆర్థికాభివృద్ధికి జగనన్న ప్రభుత్వం కృషి చేస్తొందని కురబలకోట మండల ఆర్బీకే ఛైర్మెన్ శివశంకర్‌రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు రాయితీపై ఉలవ లను పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. వేరుశెనగ కు ప్రత్యామ్నాయంగా ప్రభుత్వం ఉలవులను 80శాతం రాయితీతో రైతులకు ఆర్బీకేల ద్వారా పంపిణీ చేయనున్నట్లు ఆయన తెలిపారు. మండలానికి 491క్వింటాళ్ళు మంజూ రు అయినట్లు ఆయన తెలిపారు. ఉలవులు సాగుచేసే రైతులు ముందుగా ఆర్‌బికేల్లో తమ పేర్లను నమోదు చేసుకోవాలని రైతులను కోరారు. ఉలవులు తీసుకొన్న రైతులు తప్పనిసరిగా సాగు చేయాలన్నారు. ఆర్‌బికేల్లో ఎరువులు కాంప్లెక్స్, యూరియా, డిఏపిలు పంపిణీకి సిద్దంగా ఉన్నా యని తెలిపారు. ప్రతి రైతు తమ పొలంలో సాగు చేసిన పంటలను తప్పని సరిగా ఈక్రాప్ బుకింగ్ చేసుకుంటే ప్రభుత్వం నుంచి పంటల భీమా, పెట్టుబడి రాయితీపై విత్తనాలు, ఎరువులు తదితర సబ్సిడీ పథకాలను పొందేందుకు ఆస్కారం ఉంటుందన్నారు.

## జనసేన పార్టీ సభ్యత్వ కిట్లు పంపిణీ

### డాక్టర్ మైఫోర్స్ మహేష్

మదనపల్లెక్రైం, ఆగస్టు 20 ప్రభాతవార్త :



మదనపల్లె నియోజకవర్గంలో జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ కిట్లును వాలెంటీర్స్‌కు అందజేయడం జరిగిందని పార్టీ రాయల దక్షిణ కొస్తా సంయుక్త పార్ల మెంటరీ కమిటీ సమన్వయకర్త, రాష్ట్ర ఫైనాన్స్ కమిటీ సభ్యులు డాక్టర్ మైఫోర్స్ మహేష్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనసేన బ్యాగ్, గాజు టిగ్లాసు, నోట్‌బుక్,పార్టీ ఐడి కార్డుల ను అందజేయడం జరిగిందన్నారు. జనసేన పార్టీ పవన్‌కళ్యాణ్ పిలుపుమేరకు నియోజకవర్గంలో క్రియా శీలక సభ్యులు స్వచ్చందంగా చేరినట్లు పేర్కొన్నారు. పవన్‌కళ్యాన్ తన కుటుంబాన్ని ఎలా చూసుకొంటారో ప్రతి జన సైనికున్ని అదే విధంగా చూసుకొంటారని తెలిపారు. అన్నమయ్యజిల్లా మదనపల్లె సభ్యత్వ నమోదులో మొదటిస్థానంలో నిలిచిందన్నారు. రాబోయే ఎన్నికల్లో వైసిపిని ఇంటికి పంపి జనసేన జెండాను ఎగురవేస్తామన్నారు. రాబోయే ఎన్నికల్లో వైసిపి విముక్తి ఏపి అంటూ ఉత్తరాంద్రాలో పవన్ పర్యటిస్తున్నారో మేము కూడా జనసైనికుల్లా పనిచేసి వైసిపిని ఇంటికి పంపిస్తామని తెలిపారు. కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు చిత్తూరుజిల్లా లీగల్ సెల్ అధ్యక్షులు అమర్‌నారాయణ, సందీప్‌రెడ్డి, ఆంజినేయులు, రమణ, పవన్,అప్సర్, నికేష్, వీర మహిళలు మల్లికా, శోభ, రూప సునీత పాల్గొన్నారు.

## 27 మంది కంటి రోగులకు ఆఫరేషన్లు

రాయచోటి టౌన్, ఆగస్టు 20 ప్రభాతవార్త :



అన్నమయ్య జిల్లా కేంద్రమైన రాయ చోటి పట్టణ పరిధిలోని చెన్నముక్కపల్లి గ్రామ పంచాయతీలో గల లయన్స్ కంటి ఆసుపత్రిలో ఆదివారం జరిగిన కంటి వైద్య శిబిరంలో 27 మంది కంటి రోగులకు ఆపరేషన్‌లు నిర్వహించారు. ఈ సంద ర్భం గా రాయచోటి నియోజకవర్గంతో పాటు రాజంపేట,రైల్వే కోడూరు, యర్రావారి పాలెం,కేవీపల్లి, కలకడ, కలికిరి, పెద్దమండెం, గుర్రంకొండ, కదిరి,ఎన్ పి కుంట,చక్రాయపేట తదితర ప్రాంతాల నుండి వచ్చిన 50 మంది కంటి రోగుల కు పరీక్షలు నిర్వహించిన వైద్యులు అందులో అర్హులైన 27 మంది రోగులకు ఆపరేషన్లు చేశారు.అలాగే గతంలో ఆపరేషన్ చేయించుకున్న 35 మంది కంటి రోగులకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు,అద్దాలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చెన్నూరు అన్వర్ భాష, ఏపీఐఐసీ డైరెక్టర్ శ్రీనివాసులు రెడ్డి, కంటి వైద్యులు సురేష్ బాబు, భార్గవి, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బాపనవారిపల్లె రోడ్డుకు మహార్ధశ

### ఎమ్మెల్యే నవాజ్‌బాషాచే భూమిపూజ

రామసముద్రం, ఆగస్టు 20 ప్రభాతవార్త :



మండలంలోని కాప్పల్లె పంచాయితీ బాపనవారిపల్లె రోడ్డుకు మహార్ధశ కలిగింది. రూ.87లక్షల నిధులతో మంజూరైన రోడ్డు నిర్మాణానికి ఆదివారం ఎమ్మెల్యే నవాజ్‌బాషా భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మె ల్యే మాట్లాడుతూ బాపనవారిపల్లె రోడ్డుకు నిధులు మంజూరుకై మంత్రి పెద్దిరెడ్డి రామ చంద్రారెడ్డి, ఎంపి మిథున్‌రెడ్డి దృష్టికి తీసు కెళ్ళగా స్పందించి వారు నిధులను మంజూరు చేశారని పేర్కొన్నారు. దీంతో గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జడ్పిటిసి రామచంద్రారెడ్డి, విండో అధ్య క్షులు కేశవరెడ్డి, వైస్ ఎంపిపి రమణారెడ్డి, డాక్టర్ ప్రకాస్, రాధారెడ్డి, గంగాధర్ నాయుడు, బీసి నాయకులు తిమ్మయ్య, సర్పంచ్ రెడ్డప్పనాయుడు, జీకేచంద్ర, షాంషీర్, రాజన్న, శ్రీనివాసరాజు, కొమ్ము నారాయణస్వామిలు పాల్గొన్నారు.

## మదనపల్లెలో రాజీవ్‌గాంధీ జయంతి వేడుకలు

మదనపల్లె, ఆగస్టు 20 ప్రభాతవార్త :



పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం స్వర్గీయ మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ జయంతి వేడుకలను ఆ పార్టీ నాయకులు నిర్వహించారు. పార్టీ పట్టణ అధ్యక్షులు రెడ్డిసాహెబ్ రాజీవ్‌గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులుర్పించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తోనే దేశం సుభీక్షం, అన్ని వర్గాల వారు స్వేచ్ఛగా జీవించగలరని అన్నారు. మతతత్వ పార్టీలకు బుద్దిచెప్పాలని పిలుపునిచ్చారు. రాజీవ్‌గాంధీ సేవలను కొని యడారు. కార్యక్రమంలో సురేంద్రరెడ్డి, మహబూబ్‌ఫీర్, ఎస్‌ఎం రఫి, నూర్ అహ్మద్, చలపతి, అలీ, రజాక్, నాగరాజు, చెన్నకేశవులు అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాష్ట్ర మహాసభలకు తరలివెళ్ళిన ఎన్‌జిఓలు

మదనపల్లె, ఆగస్టు 20 ప్రభాతవార్త :



విజయవాడలో జరిగే 21వ రాష్ట్ర ఎన్‌జిఓ మహాసభలకు మదనపల్లె తాలూ కా ఎన్‌జిఓ అసోసియేషన్ నాయకులు ఆదివారం తరలివెళ్ళారు. ఎన్‌జిఓ హోమ్ వద్ద వాహనాలను అధ్యక్షులు నరసింహా రెడ్డి జెండాఊపి ప్రారంభించారు. విజయవాడ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో జరిగే రెండురోజుల సభలకు హాజరు కానున్నట్లు తెలిపారు. ఉద్యోగస్తుల సమస్యల పరిష్కార మార్గాలు తెలిపేందుకు ముఖ్యమంత్రి జగన్‌మోహన రెడ్డి పాల్గొననున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కార్యదర్శి రెడ్డిశేఖర్, కోశాధికారి ప్రసాద్‌నాయక్, నాయకులు విజయకుమార్‌రెడ్డి, ఆది వేంకటేశ్వర్లు, వెంకట రమణ, హేమపతిరెడ్డి పాల్గొన్నారు.

## శిల్పారామంలో అలరించిన చిన్నారుల నృత్య ప్రదర్శనలు

కడప కార్పొరేషన్, ఆగస్టు 20, ప్రభాతవార్త:



శిల్పారామంలో చిన్నారులు సాంస్కృతిక నృత్యాలతో వీక్షకులను అలరిం చారు. ఆదివారం కడప శిల్ప కళావేదిక పైన కడప ఎన్జీవో కాలనీకి చెందిన విజి ల్స్ డ్యాన్స్ అకాడమీ చిన్నారులు తన నృత్య ప్రదర్శనలతో ప్రతిభను కనబరిచారు. చిన్నారులు ఓ ముత్యాలమ్మ, ఓ మురిపాలమ్మ వంటి సినీ గీతాలకు నృత్య ప్రదర్శనలు చేశారు. శిల్పారామం పర్యవేక్షణ అధికారి శివప్రసాద్‌రెడ్డి కార్యక్రమాలను పర్యవేక్షించారు.

## భక్తి శ్రద్ధలతో నాగపంచమి పూజలు..

కడప కార్పొరేషన్, ఆగస్టు 20, ప్రభాతవార్త:



నాగ పంచమిని హిందువులు వైభవం గా జరుపుకున్నారు. నాగపంచమి పండగను భక్తులు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. కడప నగరపాలక సంస్థ ఎదురుగా ఉన్న పుట్టలో మహిళలు నాగదేవతలకు పాలు పోశారు. అలాగే కడప నగరంలోని పలు వీధుల్లో ఉన్న పుట్టలను అలంకరించారు. మహిళలు, పిల్లలు, పెద్దలు నాగదేవతలకు పూజలు నిర్వహించారు. నాగా రాధన అనేది హిందూ సంస్కృతి, సంప్రదాయంలో ఒక భాగమని పలువురు భక్తులు పేర్కొన్నారు.

## అనుమానిత ప్రాంతాల్లో పోలీసులు తనిఖీలు

సిద్దవటం, ఆగస్టు 20, ప్రభాతవార్త:



సిద్దవటం పోలీసు స్టేషన్ పరిధిలోని ఉప్పరపల్లి గ్రామంలో ఆదివారం తెల్లవారుజామున జిల్లా ఎస్పీ అన్బురాజన్ ఆదేశాల మేరకు పోలీసులు కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ ఎస్సై ఆధ్వర్యంలో నిర్వహించారు. గ్రామంలోని అనుమా నిత ప్రాంతాల్లో సిద్దవటం ఎస్సై లక్ష్మీనారాయణ, పోలీసు సిబ్బంది కలిసి తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా ఆయన ఉప్పరపల్లె గ్రామ ప్రజలతో మాట్లాడుతూ ప్రజలు గ్రామంలో ఎలాంటి గొడవలు పడకుండా ప్రశాంత జీవనాన్ని గపడాలని చిన్న చిన్న విషయాలకు గొడవలు పడి తమ జీవితాలను నాశనం చేసుకోవద్దని పిల్లల చదువులు పట్ల దృష్టి సారించాలన్నారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలన్నారు. ఎవరైనా నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## బస్సు టికెట్ ఇచ్చి మధ్యలో దింపితే మా పరిస్థితి ఏంటి?

### – 22 మంది ప్రయాణికుల అవస్థలు

సిద్దవటం, ఆగస్టు 20, ప్రభాతవార్త:



బద్వేలుకు టికెట్ తీసుకున్న తమను డ్రైవరు కండక్టర్ మార్గమధ్యలోనే సిద్ద వటంలో దించేశారని ప్రయాణికులు మండిపడ్డారు. బద్వేలు డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు చిత్తూరు వెళ్తూ శనివారం మరమ్మతులకు గురైంది. దీంతో కడప డిపోకు చెందిన బస్సును అక్కడికి పంపారు. అయితే అదే బస్సును బద్వేలు డిపో వవారు ఆదివారం తిరుపతి నుంచి కడపకు వెళ్లి బద్వేలు వస్తుండగా 22 మంది ప్రయాణికులను గమ్యస్థానానికి చేర్చకుండా సిద్దవటంలోనే దింపేయడంతో తీవ్ర ఇబ్బందులు పడ్డామని ప్రయాణికులు లబోదిబోమంటూ మండిపడ్డారు.

## ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్‌కు పలువురు అధికారులు హాజరు

### – ముఖ్య అతిథిగా సాయివికాస్‌రెడ్డి

ఓబులవారిపల్లె, ఆగస్టు 20, ప్రభాతవార్త:



రైల్వేకోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లె మండలం వై.కోట గ్రామంలో ఆదివారం గ్రామస్థులు యువకులు ఫ్రెండ్లీ మ్యాచ్ క్రికెట్‌కు అధికారులు హాజరయ్యారు. సరదాగా క్రికెట్ ఆటలో పాల్గొని ఆనందాన్ని పంచుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ముక్కా రూపానందరెడ్డి ఫౌండేషన్ సృష్టికర్త ముక్కా సాయివికాస్‌రెడ్డిని ఆహ్వానించి ఆయనను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాజంపేట డీఎస్పీ చైతన్య, రైల్వేకోడూరు సీఐ మధుసూదన్‌రెడ్డి, ఎస్సై శ్రీకాంత్‌రెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి, సర్పంచ్ శ్రీధర్‌కుమార్, ప్రేమ్‌కుమార్, రమణ రాజు, నగేష్, విజయ, వి.కోట గ్రామస్థులు పాల్గొన్నారు.

## రాజుల సొమ్ము.. రాళ్ళ పాలు...
## రాళ్ళ సొమ్ము ... రాభందుల పాలు..

రాజంపేట, ఆగస్టు 20 ప్రభాతవార్త :



కృష్ణ దేవరాయుల కాలంలో మట్లి రాజులు పరిపాలించిన, మంగపట్నం అనే గ్రామంలో మంగమ్మ అనే ఆమె ఉండేది, ఈమె ఈ ప్రాంతం నుంచి ఆమె చిన్న, చిన్న వ్యాపారం చుట్టు గ్రామాల్లో చేసుకుంటూ, మంగపట్నం చేరుకొనేది. అందుకే ఆమె నివసిస్తున్న ఆ ప్రాంతాన్ని మంగమ్మ పేట అనేవారు. ఇది కాలక్రమేనా మంగంపేటగా పిలవబడింది. మట్లి రాజులు పరిపాలించిన, ఈ ప్రాంతంలో మేలైన ముగ్గురాయి ఖనిజం ఉండడం అత్యంత విశేషం, ఈ ప్రాంతంలో రాజులు సంపాధించిన సంపద, ఇక్కడ వెలికి తీస్తున్న ముగ్గురాయి సంపధను చూస్తుంటే రాజుల సొమ్ము రాళ్ళ పాలైందన్నట్లే ఉంది. అయితే రాజులు పరిపాలించి, తిరుగాడి సమకూర్చి, నిల్వ చేసి, నిర్మించిన గుడులు, చెరువులు,101, బావులు, 101, గుడులున్న ప్రాంతంగా పేరొందిన మట్లి రాజులు పాలించిన ప్రాంతాలలో పేరొందిన గ్రామమే నాటి మంగమ్మ పేట, నేడు కాలానుగుణంగా పిలువబడుతున్న మంగంపేట, ఈ ప్రాంతంలో రాజులు కాపాడిన సంపద గుడులు, బావులు, చెరువులు, రాబంధులు చేతుల్లో గనులుగా మారి రాజులు సంపదలు రాళ్ళ పాలైతే, రాళ్ళలో వచ్చిన రాబంధులుపాలై కటిక పెద్దలైన ముగ్గురాయి ఖనిజాన్ని అక్రమంగా దోసుకొని, దొరలుగా చెలామని అవడం చూస్తుంటే, రాజుల భూములు సోత్రియం దారులైన బ్రాహ్మణులు నులకు అగ్రహారం ఇచ్చారు. అయితే ఇక్కడున్న ఖనిజ సంపధను కనుగొన్న రాబంధులు అగ్రహారంలో ఉన్న సోత్రియం దారులను తరిమికొట్టి అరకొర పరిహారం లిచ్చి వారున్న ప్రాంతంలోని వెలికి తీస్తున్న విలువైన ఖనిజాన్ని కొంత సక్రమంగా ను మరికొంత రాబంధులు అక్రమంగాను దోచుకొంటూ, రాబంధులు మంగంపేటలో రాజులు గాను, దొరలుగాను చెలామని కావడం విశేషం. వీరు అక్రమ ముగ్గురాయి దోసుకొని దొరళ్ళా ఏలుతుంటే, అత్యంత ముగ్గురాయి సంపద అభివృద్ధి కోసం అర, కొర పరిహారాలు పొంది నేడు పెను ప్రమాధాల అంచున ప్రాణాలను కాలు ష్యంకు పణంగా పెట్టి జీవిస్తున్న అగ్రహారం గ్రామస్థుల పరిస్థితి మాత్రం అగమ్య గొచరంగానే వుంది. మంగంపేట ఖనిజ సంపద చూస్తే రాజుల సొమ్ము రాళ్ళ పాలు, రాళ్ళ సొమ్ము రాబంధులు అనడంలో ఏ మాత్రం సంకోశం లేదు. ఈ అక్రమాలకు ఇంత కంటే అద్దులేదనేది జగమెరిగిన సత్యం అనే చెప్పడంలో ఏ మాత్రం సంకోశములేదు.

## అనాథ శవానికి అంత్యక్రియలు

వేంపల్లె, ఆగస్టు 20, ప్రభాతవార్త :



మృతదేహాన్ని మోసుకుని వెళ్తున్న మానవత సభ్యులు

వేంపల్లె ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం మృతిచెందిన అనాథ శవానికి మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో అంత్యక్రియలు నిర్వహించారు. అనారోగ్యంతో బాధపడుతున్న అనాథ మహిళ జయలక్ష్మిని మాన వత సంస్థ ప్రతినిధులు ఇటీవల వేంపల్లె ప్రభుత్వ ఆసుపత్రికి తర లించి చికిత్స అందించారు. అయితే చికిత్స పొందుతూ ఆ మహిళ ఆదివారం మృతిచెందింది. ఈ నేపథ్యంలో మానవ సంస్థ ఛైర్మన్ బి.చక్రపాణిరెడ్డి, అధ్యక్షుడు చల్లా బాలా జీలు తమ మానవత్వాన్ని చాటుకున్నారు. అనాథ మహిళకు సాంప్రదాయం ప్రకారం అంత్యక్రియలు నిర్వహించారు. అనాథల పట్ల ప్రతి ఒక్కరు మానవత దృక్పథం చాటాలన్నారు. నిస్సహాయ స్థితిలో ఉన్న వారిని ఆదరించాల్సిన అవసరం ఉందని సూచించారు. ఈ కార్యక్రమంలో మానవత డైరెక్టరు పుల్లగూర గోవర్ధన్, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## ఉచిత శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

### మార్కెట్‌యార్డు ఛైర్మన్, జడ్పిటిసి

రామాపురం, ఆగస్టు 20 ప్రభాతవార్త :



ఉచిత వైద్య శిబిరాలను గ్రామీణ ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవా లని లక్కిరెడ్డిపల్లి మార్కెట్ కమిటీ ఛైర్మన్ కార్ణపు విశ్వనాథరెడ్డి, జడ్పిటిసి సభ్యు డు మాసన వెంకటరమణలు అన్నారు. మండల కేంద్రమైన రామాపురం లోని వెంకటేశ్వర హైస్కూల్లో ఆదివారం హెూలీ స్టిక్ హాస్పిటల్ డాక్టర్ నవీద్ అహ్మద్ గుండె వైద్య నిపుణులు వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో వివిధ రకాల సంబంధించిన రోగులకు 100 మంది పైగా పరీక్షలు నిర్వహించారు. ఈ పరీక్షలు గుండె. షుగర్. బిపి. గుండెకు సంబంధించిన స్కానింగ్ తదితర పరీక్షలు చేశారు. అనంతరం రోగులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచులు అయోధ్య పురం నాగభూషణ్ రెడ్డి. మునీర్ భాష. ఎస్ సలీం. అయూబ్ అలీ ఖాన్. రాష్ట్ర మైనారిటీ పిఎస్టియు కన్వీనర్ ముజుబురల్ హుక్ శ్రీ వెంకటేశ్వర పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చంద్రశేఖర్ రెడ్డి. ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## వార్డు ఎన్నికల ఫలితాలతో రాచమల్లు పతనం ప్రారంభం

### బిజెపి నియోజకవర్గ కన్వీనర్ గొర్రె శ్రీనివాసులు



ప్రొద్దుటూరు, ఆగస్టు 20 ప్రభాతవార్త :

ప్రొద్దుటూరు మండలం కొత్తపల్లి పంచాయతీ పరిధిలోని 13వ వార్డు ఎన్నికల ఫలితాలతో ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి పతనం ప్రారంభమైందని బిజెపి నియోజకవర్గ కన్వీనర్ గొర్రె శ్రీనివాసులు పేర్కొన్నారు. ఆదివారం తన కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా జరిగిన పంచాయతీ సర్పంచులు వార్డు మెంబర్ల ఎన్నికల ఫలితాలే వైసిపి ప్రజా వ్యతిరేక పాలనకు ప్రజల అభిప్రాయం అద్దం పట్టినట్లె యిందన్నారు. స్థానిక కొత్తపల్లె పంచాయతీ 13వ వార్డులో ఎమ్మెల్యే రాచమల్లు వైసీపీ అభ్యర్థి గెలుపు కోసం తన అవినీతి సొమ్మును విచ్చలవిడిగా పంపిణీ చేసిన ప్రజలు 48 ఓట్లతో ఓటమిపాలు చేశారన్నారు వైసిపి రెబల్ అభ్యర్థి సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి కుమారుడు కొనిరెడ్డి హర్షవర్ధన్ రెడ్డి ప్రజాభిమానంతో అఖండ విజయం సాధించడం అభినందనీయమన్నారు. ఈ ఫలితాలతో ఎమ్మెల్యే రాచమల్లుకు ఆ ప్రాంత ప్రజలు తగిన బుద్ధి చెబుతారని ఆయన పేర్కొన్నారు. ఎమ్మెల్యే రాచమల్లు నాలుగేళ్ల పాలనలో అవినీతి అక్రమాలతో 100 కోట్లు సంపాదించారని దీనిపై చర్చకు సిద్ధమేనని ఆయన సవాలు విసిరారు. రాబోయే సార్వత్రిక ఎన్నికలలో వార్డు సభ్యుల ఎన్నికల ఫలితాలు పునరావృతం అవుతాయని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డికి తగిన గుణపాఠం చెప్తారని ఆయన పేర్కొన్నారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే రాచమల్లు ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ ప్రజల అభిమానం పొందాలని ఆయన చురకలంటించారు. ఈ వార్డు ఎన్నికలలో పోలీసులు అధికారులు వ్యవహరించిన తీరు అభినందనీయమన్నారు. భవిష్యత్తులో రాబోవు సార్వత్రిక ఎన్నికలలో కూడా ఇలాగే వ్యవహరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో బిజెపి పట్టణ అధ్యక్షులు పి సుబ్రహ్మణ్యం నాయకులు శరత్ బాబు లు పాల్గొన్నారు.

## అక్టోబర్ 29న ప్రొద్దుటూరు హాఫ్ మారథాన్ పరుగుల పోటీలు

### ఐరన్ మ్యాన్ ఉండేల రామనాథ రెడ్డి వెల్లడి


ప్రొద్దుటూరు, ఆగస్టు 20 ప్రభాతవార్త :




ప్రొద్దుటూరు హాఫ్ మారథాన్ 2023 లో భాగంగా అక్టోబర్ 29న ప్రొద్దు టూరులో ఐరన్ మ్యాన్ ఐక్యత పరుగు పోటీలు నిర్వహిస్తున్నట్లు ఐరన్ మ్యాన్ ఉండేల రామనాథరెడ్డి ఐఆర్ఎస్ వెల్లడించారు. ఆదివారం స్థానిక రాయల్ కౌంటీ రిసార్ట్స్‌లో ఆయన విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోని పెద్ద పెద్ద నగరాలలో జరిగిన విధంగానే మార్ధాన్ పరుగుల పోటీలు ప్రొద్దుటూరులో నిర్వహించాలన్నదే తన లక్ష్యమన్నారు. ఈ పోటీల వల్ల పోటీ తత్వము పెంచి, ఆరోగ్య ముపై అవగాహన కల్పించడమే ప్రధాన ఉద్దేశం అన్నారు. ఐరన్ మ్యాన్ ఉండేలా రామనాథరెడ్డి ఆధ్వర్యంలో సేవామ్స్ ట్రస్టు ద్వారా 2022లో విశేష స్పందనతో ప్రొద్దుటూరు ఆఫ్ మార్థాన్ విజయవంతమైన నేపథ్యంలో 2023లో రెండవ ప్రొద్దుటూరు హాఫ్ మార్ధాన్ నిర్వహించాలని నిర్ణయించామన్నారు ఈ పోటీలలో పాల్గొనే క్రీడాకారులు అందరికీ టీ-షర్ట్ మరియు నిర్దేశించిన దూరం పూర్తి చేసిన వారందరికీ ఫినిషర్ మెడల్ మరియు ప్రశంసా పత్రము, ఆరోగ్య కరమైన అల్పాహారం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొనదలచిన వారు ఆన్లైన్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలన్నారు. ఈ పోటీలలో పాల్గొనేవారు అక్టోబర్ 15 తేదీ లోపల రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సి ఉంటుందన్నారు ఈ కార్యక్రమాన్ని తనతోపాటు ఎస్బిఐ గోపికృష్ణ హై స్కూల్ ఎస్ఆర్ ఐటి తదితర సంస్థలు భాగస్వామ్యం తో నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు ప్రొద్దుటూరు పట్టణం మరియు చుట్టుపక్కల ప్రాంతాలలోని ఆసక్తి కలిగిన ప్రజలు యువకులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో అథ్లెటిక్ అసోసియేషన్ సెక్రటరీ వై అహ్మద్ భాష ఉపాధ్యాయులు ఆర్ ప్రభుకుమార్ మాజీ ఎస్ జి ఎఫ్ సెక్రటరీ ప్రసాద్ రెడ్డి ఐరన్ మ్యాన్ కార్యక్రమ కన్వీనర్ మురళి ఆర్గనైజింగ్ సెక్రటరీ కేవీ సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రాజుపాలెంలో పోలీసుల నాకాబందీ

రాజుపాళెం, ఆగస్టు20,ప్రభాతవవార్త.



మండల కేంద్రమైన రాజుపాళెం యస్‌సి కాలనీలో ఆదివారం జిల్లా యస్‌పి అన్బురాజన్ ఆదేశాల మేరకు యస్ఐ రాజగోపాల్ పోలీసు సిబ్బందితో నాకాబందీ నిర్వహించి అనుమానితుల ఇళ్ళను, పరిసర ప్రాంతాలను సోదాలుచేశారు. ప్రజలతో సమావేశం నిర్వహించి చట్టాలను గౌరవించటం,రాజ్యాంగ హక్కులు, భాధ్యతలను పాటించాలని తెలుపుతూ చట్టాలను అతిక్రమించి చట్టవ్యతిరేక చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని యస్ఐ హెచ్చరించా రు.ఈ కార్యక్రమంలో ఏయస్ఐ సుబ్బారెడ్డి పోలీసులు పాల్గొన్నారు.

## లక్ష్య కార్డియాక్‌లో 29వ ఉచిత వైద్య శిబిరం



ప్రొద్దుటూరు అర్బన్, ఆగస్టు 20 ప్రభాతవార్త :

ప్రతి నెల మూడవ ఆదివారం ప్రొద్దుటూరు పట్టణంలో ఉన్న లక్ష్య కార్డియాక్ మరియు కంటి ఆసుపత్రి నందు పేద ప్రజల కోసం ఉచిత కంటి మరియు గుండె జబ్బుల వైద్య శిబిరం నిర్వహిస్తామని డాక్టర్ పాతకోట శ్రీనాథ్ రెడ్డి, డాక్టర్ హరిత తెలిపారు. ఆదివారం నాడు ఇరవై తొమ్మిదవ (29వ) ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఇందులో భాగంగా డాక్టర్ పాతకోట శ్రీనాథ్ రెడ్డి 46 మంది రోగులను ఉచితంగా పరీక్షించి, వీరిలో 23 మందికి ఉచితంగా ఇసిజి మరియు 10మందికి ఉచితంగా గుండె స్కానింగ్ చేసి రోగులకు తగు చికిత్స, సూచనలు అందించారు. డాక్టర్ హరిత 30 మంది రోగులకు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి, వారికి తగు చికిత్స, సూచనలు అందించారు.

## లక్ష్మదేవికి రూ.80వేలు విరాళం

పోరుమామిళ్ళ, ఆగస్టు 20 ప్రభాతవార్త



పొరుమమిళ్ళ మండలం రంగసముద్రం పంచాయితీలోని సుందరయ్య కాలనిలో నివాసం ఉండే చిట్టిబోయేనా లక్ష్మి దేవి అనే అమ్మాయి రుమటాయిడ్ అర్త్రేటిస్ అనే వ్యాధితో బాధపడుతుంది ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉండి సహాయం కోరగా పోరుమామిళ్ల మండలం మార్కాపురం గ్రామ నివాసి బిజినెస్ నిమిత్తం బెంగళూరు లో స్థిరపడిన గొంగల్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి తన ఐటి వింగ్ టీం సభ్యులు మరియు ఫేస్‌బుక్ మిత్రులద్వారా సేకరించిన విరాళాలు 80,000 రూపాయలు ఆదివారం ఉదయం వాళ్ల స్వగృహంనకు వెళ్లి అందివ్వడం జరిగింది. ఇంకా విరాళాలు కోరుతున్నారు. ఎవరైనా దాతలు ఉంటే స్పందించగలరు ఈ అమ్మాయి తమ్ముడు చిట్టిబోయేనా వెంకటేష్ ఫోన్ పే: 7036578507 నెంబర్‌కి సహాయం చేయగలరు.

## ప్రజాగాయకుడు గద్దర్ ఆశయాలను కొనసాగించాలి : సిపిఐ

మైదుకూరు, ఆగస్టు 20 ప్రభాతవార్త



భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో ప్రజా గాయకుడు గద్దర్ సంస్మరణ సభ ఆదివారం స్థానిక మేధా కాలేజ్ క్యాంపస్‌లో భారత కమ్యూనిస్టు పార్టీ నియోజకవర్గ కార్యదర్శి పి.శ్రీరాములు అధ్యక్షతన జరిగింది. ఈ సంస్మరణ సభకు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎల్. నాగ సుబ్బారెడ్డి, ప్రముఖ న్యాయవాది జే.కే చారి, బీఎస్పీ జిల్లా అధ్యక్షులు జయరామ్ హాజరయ్యారు. అనంతరం నాగసుబ్బారెడ్డి మాట్లాడుతూ గత ఐదు దశాబ్దాలుగా తెలుగు సాహిత్యానికి వన్నె తెచ్చి తన ఆట పాట మాటలతో ఉద్యమాలకు ఊపిరి పోసిన గద్దర్ తెలంగాణ ప్రాంతంలోని తూప్రాన్ గ్రామంలో 1949లో లక్ష్మమ్మ శేషయ్య దంపతులకు జన్మించారు. గుమ్మడి విఠల్ రావుగా నామకరణం పొంది నాటి స్వతంత్ర పోరాటంలో క్రియాశీల పాత్ర పోషించిన గద్దర్ పార్టీ పేరును తన పేరుగా మారిన తర్వాత నక్సల్ బరి పోరాటంలో చేరి పీడిత ప్రజల విముక్తి కొరకు పోరాటం సాగించి తను మార్పు చెంది ప్రజా ఉద్యమాల ద్వారా ప్రజల్లో చైతన్యాన్ని నింపి ఈ దోపిడీ మార్పు సమాజాన్ని మార్చవచ్చని నమ్మి నిరంతరం ప్రజా చైతన్యం కోసం పనిచేసిన గద్దర్ ఈనెల 6వ తేదీన మరణించి భౌతికంగా మనకు దూరమైన తన ఆట పాట మాటలతో ప్రజల్లో నిరంతరం జీవించే ఉంటాడని అతని ఆశయాల కోసం మనం కలిసి పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు పి. భాస్కర్, బి. పీరయ్య, ఎం.ప్రభాకర్, బంగారు కొండయ్య, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు పి.పవన్ మరియు బీఎస్పీ నియోజకవర్గ అధ్యక్షుడు నాగార్జున, ఎం ఎస్ పి అధ్యక్షుడు భాస్కర్, హ్యూమన్ రైట్స్ జిల్లా అధ్యక్షుడు ఏకే వల్లి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## అరసం అఖిల భారత మహాసభల్లో కడప ప్రతినిధులు

వైవియూ, ఆగస్టు 20 ప్రభాతవార్త :



ఈనెల 20 నుంచి 23వ తేదీ వరకు మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని జబల్పూర్‌లో అభ్యుదయ రచయితల సంఘం అఖిలభారత మహాసభలకు అరసం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్ష వర్గసభ్యులు ఆచార్య నల్లప రెడ్డి ఈశ్వర రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ తుమ్మలూరు సురేష్ బాబు, వైయస్సార్ జిల్లా ఉపాధ్యక్షులు డాక్టర్ సిద్ద మూర్తి రాజగోపాల్ రెడ్డి, అరసం రాష్ట్ర నాయకులు జి.ఓబులేసు, పెనుగొండ లక్ష్మినారాయణ, వల్లూరి శివ ప్రసాద్ తదితరులు హాజరయ్యారు. రచయితలు కలసి అరసం పతాక ఆవిష్కరణ చేశారు. ప్రజాస్వామ్య పరిక్షణ ప్రతి ఒక్కరి కర్త వ్యంగా బోధించే నినాదాలు చేశారు. తర్వాత జబల్పూర్ లోని మానస ఆడిటో రియంలో ఆరంభమైన సభలో జాతీయ కార్యవర్గ సభ్యులు రచయితలు అనుసరిం చాల్సిన విధానాలపై ఉపన్యసించారు. మణిపూర్‌లో జరుగుతున్న హింసాత్మక సంఘటనలపై తక్షణమే చర్యలు తీసుకొని నరహంతకులను కఠినంగా శిక్షించాల ని, బాధితులను ఆదుకోవాలని నినదించారు. మూడు రోజులపాటు జరిగే సభల్లో 21న ఆచార్య ఎన్. ఈశ్వర రెడ్డి "రోల్ ఆఫ్ లిటరేచర్ బిల్డింగ్ ఇన్ బిల్డింగ్ ఏ బెట ర్ సొసైటీ " అనే అంశంపై ప్రసంగించనున్నారు. దేశవ్యాప్తంగా విభిన్న భాషల రచ యితలు వందల సంఖ్యలో హాజరయ్యారు.

## రాజీవ్ గాంధీ సేవలు మరవలేనివి

### యూత్‌కాంగ్రెస్ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు

### కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ అధ్యక్షులు షేక్ మహబూబ్ బాషా

బద్వేలు అర్బన్, ఆగస్టు 20, ప్రభాతవార్త :



రాజీవ్ గాంధీ 79వ జయంతి సందర్భంగా బద్వేల్ పట్టణంలోని సిద్దవటం రోడ్డు లో ఉండే రాజీవ్ గాంధీ కాంస్య విగ్రహానికి ఆదివారం యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ కాంస్య విగ్రహానికి పాలాభిషేకం, చేపట్టి అనంతరం పూలమాలవేసి పలువురు ఘనంగా నివాళులర్పించారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా యూత్ కాంగ్రెస్ బద్వేల్ నియోజకవర్గ అధ్యక్షులు షేక్ మహబూబ్ బాషా, కాంగ్రెస్ పార్టీ పిసిసి సెక్రెటరీ ఇమాం సాహెబ్ (బాబు,) బద్వేల్ టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అచ్యుత్ రాజు, చిన్నపరెడ్డి యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు సయ్యద్ మహమ్మద్, షాబుద్దీన్ లు మాట్లాడుతూ, నవభారత నిర్మాణానికి రాజీవ్ గాంధీ పునాది వేశారని కంప్యూటర్ టెలికాం విప్లవం ద్వారా దేశంలో ఐటీ రంగాన్ని గ్రామ గ్రామానికి టెలిఫోన్ సదుపాయం, పంచాయతీరాజ్ చట్టం ద్వారా గ్రామాల అభివృద్ధి చెందడానికి ఎంతగానో బాటలు వేశారన్నారు, భారత దేశ ప్రధానమంత్రి గా ప్రజా ప్రయోజనం కోసం ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేసి మన దేశ గౌరవాన్ని దశ దశల విస్తరింపజేసి,ఆఖరికి తన ప్రాణాలను సైతం ఈ దేశం కోసం అర్పించిన మహోన్నత వ్యక్తి గా రాజీవ్ గాంధీ నిలిచారన్నారు, నేటి యువత అటువంటి వారిని ఆదర్శంగా తీసుకొని వారి అడుగుజాడల్లో పయనించాలనారు, అప్పుడే వారి ఆశయాలు నెరవేర్చినవారము అవుతామన్నారు, అనంతరం పలువురు రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలు వేసి నివాళులర్పించి రాజీవ్ గాంధీ చేసిన సేవలను కొనియాడారు

### పేరు మార్చుకోబడినది

కుంచపు రామ చంద్ర (పాతపేరు), డొ. నెం. 5/10, చావిడి వీధి, చెన్నూరు మండలం, వైఎస్ఆర్ జిల్లా. ఎ.పి. కుంచపు రాము (కొత్తపేరు) గా మార్చుకోబడినది గమనించగలరు.

## మల్లయ్యకొండకు ప్రత్యేక బస్సులు

మదనపల్లె, ఆగస్టు 20 ప్రభాతవార్త :

ప్రముఖ శైవక్షేత్రం మల్లయ్యకొండకు సోమవారం ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసినట్లు ఆర్టీసి వన్‌డిపో మేనేజర్ వెంకటరమణారెడ్డి తెలిపారు. మల్లయ్య కొండలో మరుణయాగం, సహస్రఘట్టాభిషేకం నిర్వహించడం వల్ల బస్సులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఉదయం 5, 6.20,7.30గంటలకు బస్సులు బయలు దేరుతాయన్నారు. బస్సులసౌకర్యాన్ని ప్రయాణీకులు వినియోగించు కోవాలన్నారు.

## ఖాతాదారులకు మెరుగైన సేవలు

### సిటిజన్ కోఆపరేటీవ్ బ్యాంకు ఛైర్మెన్ పివిఆర్ఎస్ రాజు

మదనపల్లె, ఆగస్టు 20 ప్రభాతవార్త :



ఖాతాదారులకు సిటిజన్ కోఆపరేటీవ్ బ్యాంకు మెరుగైన సేవలు అందిస్తు న్నట్లు బ్యాంకు ఛైర్మెన్ పివిఆర్ఎస్ రాజు అన్నారు. ఆదివారం సిటిఎం రోడ్డులోని బ్యాంకు ఆవరణంలో ఖాతాదారులతో సమావేశం నిర్వహించి మాట్లాడుతూ ఐదు రాష్ట్రాలలో 42బ్యాంకుబ్రాంచ్‌లు ఉన్నాయన్నారు. రూ.3.500కోట్లుపైగా వ్యాపార లావాదేవీలు జరుగుతున్నాయని రూ.1910కోట్లు డిపాజిట్లు ఉండగా రూ.1650 కోట్లు రుణాలు ఇచ్చామన్నారు. 2022-న23 ఏడాదనికి రూ.73కోట్లు లాభాలు అర్జించినట్లు తెలిపారు. 93వేల మంది ఖాతాదారులు కలరు అన్నారు. డిపాజిట్లు నమ్మకాన్ని వమ్ము చేయకుండా సేవలు అందిస్తున్నామన్నారు. మదనపల్లె బ్రాంచ్ 2016లో ప్రారంభించామని ఖాతాదారులకు అన్ని సేవలు అందిస్తున్నామన్నారు. రోజు రోజుకు బ్రాంచ్ అభివృద్ధిపథంలో నడస్తుందన్నారు. కార్యక్రమంలో బ్యాంకు డైరెక్టర్ వేణునాయుడు, మేనేజింగ్ డైరెక్టర్ కెవి. సుబ్బయ్య, బ్యాంకు మేనేజర్ లోకనాథ్‌నాయుడు, సిబ్బంది, ఖాతాదారులు పాల్గొన్నారు.

## ప్రేమజంట ఆత్మహత్య

రామసముద్రం, ఆగస్టు 20 ప్రభాతవార్త:



రామసముద్రం మండలం చిట్టెంవారిపల్లెకు చెందిన బోడే కళ్యాణి, చౌడేపల్లె మండలం లద్దిగంకు చెందిన యుగంధర్‌లు కలసి భాకరాపేట అడవిలో ఆత్మ హత్య చేసుకొన్నారు. వీరు పుంగనూరులోని ఓ ప్రైవేటు కళాశాలలో ఇంటర్ ద్వితీ య సంవత్సరం చదువతున్నారు. కళ్యాణి, యుగందర్ ప్రేమించుకొని పెద్దలను ఒప్పించలేక, లేదా ఏ ఇతర కారణాల వల్ల ఆత్మహత్యకు పాల్పడ్డారో తెలియాల్సి ఉంది.

## సిల్వర్ జుబ్లీ వేడుకలు

రామసముద్రం, ఆగస్టు 20 ప్రభాతవార్త:

మండలంలోని మోదరన్ సిల్వర్‌జుబ్లీను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని అలరించారు. పాఠశాలలో చదువుతున్న తమ పిల్లలు విద్యలోనే కాకుండా సాంస్కృతిక కళలలో రాణించడం అధ్యాపకులకు సంతోషాన్ని ఇచ్చింది. కళాశాలనలో 70మంది విద్యారులు కలరని విద్యార్థులకు ఉన్నత విలువలతో కూడిన విద్యను అభ్యసిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శాంతకుమారి, శ్రీనివాసులు, రిటైర్డు ఎంఈఓ సుబ్రమణ్యం, అంబరీస్ పాల్గొన్నారు.

## 23న కేవి.పల్లె మండల సర్వసభ్య సమావేశం

కేవి.పల్లె, ఆగస్టు 20 ప్రభాతవార్తః

మండల సాధారణ సర్వసభ్య సమావేశం ఈనెల 23వ తేదీన స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఉదయం 11గంటలకు నిర్వహించబడునని ఎంపీడీఓ ఉపేంద్రరెడ్డి తెలిపారు. ఈ సమావేశం ఎంపీపీ ఈశ్వరమ్మ ఆధ్యక్షతన నిర్వహించబడును, ఈసమావేశానికి ఎంపీటీసీ సభ్యులు, జడ్పీటీసీ సర్పంచిలు మండల స్థాయి అధికారులు పంచాయతీ కార్యదర్శులు తమ నివేదికలతో తప్పక హాజరు కావలసిందిగా ఎంపీడీఓ కోరారు.

## 90 మందికి కంటి వైద్యపరీక్షలు

పీలేరు, ఆగస్టు 20 ప్రభాతవార్తః

స్తానిక లయన్సుక్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో అరవింద కంటి ఆసుపత్రి వైద్యులతో 90 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. అందులో 36 మందిని శస్త్రచికిత్సలకు ఎంపికచేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది, లయన్సుక్లబ్ అధ్యక్షులు సురేంద్ర నాథ్‌రెడ్డి, ఉపాధ్యక్షులు పామిడి మహేష్‌గుప్తా, సుబ్రమణ్యం, జయచంద్ర నాయుడు, సభ్యులు ప్రసాద్,సుధాకర్‌రెడ్డి, సత్యంరెడ్డిశశిధర్‌రెడ్డి పాల్గొన్నారు.

## ఘనంగా రాజీవ్‌గాంధీ 79వ జయంతి

పీలేరు, 20 ప్రభాతవార్తః



పట్టణంలోని కోటపల్లె బీసీ వసతి గహంలో మాజీ ప్రధానమంత్రి కీర్తి శేషులు భారతరత్న శ్రీరాజీవ్‌గాంధీ79వ జయంతి సందర్భంగా ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు మద్దెల అమతతేజ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూల మాల వేసి ఘన నివాలి అర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరో ప్రధానిగా అతి చిన్న వయస్సులోనే తన తల్లి ఇందిరాగాంధీ మరణాంతరం భారత దేశ ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు కషిచేసి దేశాన్ని ప్రగతిబాటలో నడిపిన మహనీయుడు అని కొనియాడారు. కార్యక్రమంలో సాయిసంపత్ కమార్, అఖిల్ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎంపీ నిధులతో సీసీ రోడ్డు నిర్మాణ పనులు

పీలేరు, ఆగస్టు20 ప్రభాతవార్తః



పట్టణంలోని కోటపల్లె లోని వెంకటేశ్వరస్వామి ఆలయం జీవి, శ్రీనాథరెడ్డి నగర్ పక్క వీధిలో సీసీ రోడ్లు నిర్మాణ పనులు రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి వెంకట మిథున్‌రెడ్డి నిదులతో సిమెంటు రోడ్లు నిర్మాణ పనులు ఆదివారం ప్రారంభించినట్లు సర్పంచి హబీబ్‌బాషా తెలిపారు. కార్యక్రమంలో ఎంపీటీసీ నరసింహారెడ్డి, మాజీ ఎంపీటీసీ మధుసూధన్‌రెడ్డి, వార్డు మెంబరు ప్రసాద్ రెడ్డి, వార్డు మెంబరు మల్లికార్జున, వైస్ ప్రెసిడెంట్ ఉమ, ఏఎంసీ డైరెక్టర్ నరేష్ కుమార్‌రెడ్డి, విజయకుమార్‌రెడ్డి, కష్ణారెడ్డి, శ్రీనివాసులు, మహేష్‌రెడ్డి, యోగేష్ రెడ్డి, పీఆర్‌డీఈ భాస్కర్, ఏఈ తేజస్‌రెడ్డి పాల్గొన్నారు.

## సేవా కార్యక్రమాలతోనే మానవుడికి సంతప్తి

వాల్మీకిపురం, ఆగస్టు 20 ప్రభాతవార్తః



సేవా కార్యక్రమాలతోనే మానవుడికి ఆత్మసంతప్తి కలుగుతుందని డాక్టర్ మహమ్మద్ యూసఫ్ అన్నారు. మౌలికపహాడ్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు అమీన్ పీర్‌దర్గా పీఠాధిపతి హజరత్ క్వాజా సయ్యద్ షా వారి ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పాలు, పండ్లు, రొట్టెలు పంచిపెట్టారు. అనంతరం యూసిఫ్ మాట్లాడుతూ మనం ఆర్థికంగా ఎంత ఎత్తుకు ఎదిగిన సమాజంలో చేసే సేవా కార్యక్రమాలతోనే మనకు సంతప్తి లభిస్తుందన్నారు. రాబోవు రోజుల్లో పహాడ్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలను విస్తతం చేస్తామన్నారు. కార్యక్రమంలో దర్గా కమిటీ సభ్యులు జాకీర్ హుస్సేన్, తాహీర్ అలీ, ఖాదర్‌ఖాన్, మౌలా పాల్గొన్నారు.

## అసైన్డ్ భూముల వివరాలు సేకరించాలి

దువ్వూరు, ఆగస్టు 19, ప్రభాతవార్త:



రాష్ట్ర ప్రభుత్వం అసైన్డ్ భూములకు యాజమాన్య హక్కులు కల్పించేలా చట్ట సవరణ చేసిందని వాటి వివరాలు త్వరగా అందించాలని తహసీల్దార్ రమాకుమారి అన్నారు. ఇనాం భూములు, అసైన్డ్ భూములపై గ్రామ రెవెన్యూ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఇందులో తహసీల్దార్ మాట్లాడుతూ 20 సంవత్సరాలపైన అసైన్డ్ భూములు ఇచ్చిన వారికి వారి పేర్లను నిషేధిత జాబితా 22ఎ నుంచి తొలగించాలని ప్రభుత్వం జీవో విడుదల చేసిందని ఆ జీవో ప్రకారం అసైన్డ్ భూములు ఇనాం భూములు ఎవరికి ఇచ్చారు, వారి వివరాలు ప్రస్తుతం ఆ భూమిపై ఎవరున్నారు అనే వివరాలు ఇవ్వాలన్నారు. వారు గ్రామంలో 50 ఎకరాలుంటే ఆ వివరాలు వారంలోపు ఇవ్వాలని అంతకు మించి ఉంటే 15, లేక నెల రోజుల్లో వాటి పూర్తి రికార్డులు ఇవ్వాలన్నారు 6, ఓ, 6 అసైన్డ్ భూముల రిజిస్టర్, వన్-బి, అండగల్‌ను పూర్తిగా పరిశీలించి నివేదిక ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ నారాయణస్వామి, ఆర్ఐ జాన్సన్, వీఆర్వోలు పాల్గొన్నారు.

## నేడు తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా

అట్లూరు ఆగస్టు 20, ప్రభాతవార్త

అట్లూరు మండలంలో వందల ఎకరాలు భూములు ఇంటి స్థలాలు ఆన్లైన్లో పేర్లు నమోదు. మార్పిడి. అసైన్మెంట్ కమిటీ పేర్లు నమోదులో రెవిన్యూ అధికారులులక్షల్లో అవినీతిపై. జాతీయ బీసీ సంఘం కడప జిల్లా అధ్యక్షుడు. బుర్రి రాజగోపాల్ యాదవ్ ఆధ్వర్యంలో. సోమవారం ఉదయం 10.గంటలకు తాసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా కార్యక్రమమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు. రాజకీయాలకు అతీతంగా. రాజకీయ నాయకులు. మండల ప్రజలు.ప్రజాస్వామ్యవాదులు. ప్రజా సంఘ నాయకులు పాల్గొనాలని ఆయన కోరారు.

## కొత్తపల్లి పంచాయతీలో కొండ్రెడ్డి హర్షవర్ధన్‌రెడ్డికి స్వాగతం

ప్రొద్దుటూరు అర్బన్ ఆగస్టు 20, ప్రభాతవార్త



కొత్తపల్లి పంచాయతీ కొత్తపల్లి గ్రామంలో ఆదివారం సాయంత్రం కొండ్రెడ్డి శివచంద్రారెడ్డి ఆయన కుమారుడు కొన్ని హర్షవర్ధన్ రెడ్డిని కొత్తపల్లి గ్రామ ప్రజలు పూలమాలలతో స్వాగతం పలికారు. మైదుకూరు రోడ్డులోని స్థానిక అన్వర్ థియేటర్ వద్ద ఉన్న వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి జిల్లా సర్పం చుల సంఘం అధ్యక్షుడు కొనిరెడ్డి శివచంద్రారెడ్డి, 13వ వార్డు మెంబర్గా గెలిచిన కొని రెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి పూలమాలలు సమర్పించి ర్యాలీగా బయలుదేరి కొత్తపల్లి పంచాయతీలోని ప్రజలను నేరుగా కలుసుకొని, ఇంటింటికి తిరుగుతూ ఆప్యాయంగా పలకరించారు. ఈ సందర్భంగా తమకు సహక రించిన వైసీపీ నాయకులకు, కార్యకర్తలకు, ఓట్లు వేసి గెలిపించిన ప్రజలకు వారు ధన్యవాదాలు తెలిపారు.

## వృద్ధాశ్రమానికి నిత్యావసర వస్తువులు పంపిణీ

ప్రొద్దుటూరు అర్బన్ ఆగస్టు 20, ప్రభాతవార్త



ప్రొద్దుటూరు పట్టణం నంగనూరు పల్లే వెళ్ళేదారిలో గల మదర్ థెరిస్సా వృద్ధా శ్రమానికి ఆర్కే హెల్పింగ్ హాండ్స్ కువైట్ వారి సహకారంతో ఆదివారం మీకోసం సేవా సంస్థ ఆధ్వర్యంలో 20వేల రూపాయలు విలువ చేసే నిత్య వసర సరుకులను నిరాశ్రయులకు అందించారు. ఈ సందర్భంగా అయూబ్ ఖాన్ మాట్లాడుతూ ఆర్కే హెల్పింగ్ హ్యాండ్స్ కువైట్ వారు తమ జీవనోపాధి కోసం, కువైట్ ఇతర దేశాలకు వెళ్ళి, జీవనం సాగిస్తున్నారని, వారి సంపాదనలో కొంత మొత్తాన్ని తమ మాతృభూమికి ఏదైనా చేయాలనే ఉద్దేశ్యంతో, సభ్యులందరూ ప్రతినెలా తమ సంపాదనలో కొంత సొమ్ము పోగు చేసుకుని, నిరా శ్రయులకు, అభాగ్యులకు ఆదుకోవాలని ఉద్దేశ్యంతో ఆంధ్రప్రదేశ్ తెలంగాణలో కొన్ని ఆశ్రమాలకు ప్రతి నెలా కొంతమొత్తంలో నిత్యావసర వస్తు వులు, ఆశ్రమానికి కావాల్సిన ఇతర ఏదైనా వస్తువులు తీసుకోవడం కోసం సహాయం చేస్తున్నారని, ఇటువంటి సేవా కార్యక్రమాలు వారు మరెన్నో చేయాలని ఆయన తెలిపారు. కార్యక్రమం లో సగర కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ మురళీధర్, సామాజిక సేవ కులు వేముల పాటి సూర్యనారాయణ రెడ్డి, మీ కోసం సేవా సంస్థ అధ్యక్షుడు పుల్లగూర విష్ణు వర్ధన్, అమ్మ సేవా సమితి శివ శంకర్, మన ప్రజా సేవా సమితి గౌరవ అధ్యక్షులు హాజీ భాష. మస్తాన్‌వలి వృద్ధాశ్రమనిర్వాహకులు కంచన రాజేష్ పాల్గొన్నారు.

## ఎస్సీ, ఎస్టీ జాబితాలో రజకులను చేర్చాలి



రాయచోటి టౌన్, ఆగస్టు 20, ప్రభాతవార్త

రజకులను ఎస్సీ ఎస్టీ జాబితాలో చేర్చేంతవరకు పోరాటం చేస్తామని అన్నమయ్య జిల్లా రజక సంఘం అధ్యక్షులు టి.రమేష్ బాబు మరియు ప్రధాన కార్యదర్శి వి. శ్రీనివాసులు ఆదివారం పట్టణంలోని బేతల్ కాలనీలో నిర్వహించిన సమావేశంలో తెలిపారు. అనంతరం రమేష్‌బాబు మాట్లాడుతూ కొన్ని రాష్ట్రాలలో రజకులను ఎస్సీ, ఎస్టీ జాబితాలో చేర్చారని అదేవిధంగా ఆంధ్రప్రదేశ్ లో కూడా చేర్చాలని ఆయన డిమాండ్ చేశారు.27 జీవో ప్రకారం ఆసుపత్రులు పోలీస్ శాఖ జైలు ఉన్నతాధికారుల వద్ద గురుకుల పాఠశాలలో దోబీ పోస్టులు శాశ్వత ప్రతిపాదికన రజకులకు కేటాయించాలని ఆయన కోరారు. తిరుమల తిరుపతి దేవస్థానంలోని దోబీ పోస్టులను కాంట్రాక్టర్లకు ఇవ్వకుండా రజకులకే కేటాయించాలన్నారు. కార్యక్రమంలో అంజనమ్మ, నటన, ఉమా, వీరాంజనమ్మ,శివాజీ, మంజునాథ, సాంబ, మల్లికార్జున పాల్గొన్నారు.

## వరి సాగుకు అజోల్ల ఒక రకం



వాల్మీకిపురం, ఆగస్టు 20 ప్రభాతవార్తః

వరిసాగుకు అజోల్ల ఒక రకం అని అజోల్లను వరి సాగులో వేయడం వలన తేమ శాతాన్ని బాగా పెంచుతుందని ప్రకతి వ్యవసాయ ప్రాజెక్టు రిసోర్సు పర్సన్ పెద్ద రెడ్డెయ్య తెలిపారు. ఆదివారం మండలంలోని టి. సాకిరేవుపల్లెలో రైతు చంటి సాగు చేస్తున్న అజోల్లను రైతులతో పాటు ప్రకతి సిబ్బంది క్షేత్రస్థాయిలో వెళ్లి పరిశీలించారు. ఈసందర్భంగా అజోల్లా వలన కలిగే ప్రయోజనాలను పెద్ద రెడ్డెయ్య రైతులకు వివరించారు వరి సాగులోను విరివిగా సాగుచేయడం వలన సాగులో తేమ శాతం పెంచడంతో పాటు కలుపును నివారిస్తుందని 50 శాతం నత్రజని అందిస్తుందన్నారు. తద్వారా మొక్కకు కావాల్సిన పోషకాలు 100 శాతం అందుతాయని ఆయ రైతులకు వివరించారు. కార్యక్రమంలో సిబ్బంది వినోద్, నరేంద్రరెడ్డి, ప్రకతి వ్యవసాయ సాగు రైతులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ అపూర్వ సమ్మేళనం

కడప వైద్య విభాగం, ఆగస్టు 20, ప్రభాతవార్త:



తల్లిదండ్రులు పిల్లల పట్ల చూపే ప్రేమ పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు దారి తీసే విధంగా ఉండాలని 11వ బెటాలియన్ కమాండెంట్ ఎం.శ్రీనివాస రావు అన్నారు. ఆదివారం కడప నగరంలోని మెయిన్ మున్సిపల్ హైస్కూలులో పదో తరగతి 1988-89 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ అపూర్వ సమ్మేళన కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. అతిథులుగా వచ్చిన గురువులు ఎల్లారెడ్డి, రాఘవయ్య, నాగమని మాట్లాడుతూ తమ వద్ద చదువుకున్న విద్యార్థులు అందరూ సుఖ సంతోషాలతో సంతోషంగా ఉండాలని కోరారు. అనంతరం కమాండెంట్ శ్రీనివాసరావు, గురువులకు, కార్యక్రమం విజయవంతం చేసిన ఆర్గనైజర్స్ ఎస్‌పీఎల్ శ్రీనివాస రావు, మేము సైతం సేవకులు అయ్యావారయ్యకు శాలువాలతో మెమెంటోలతో సన్మానం చేయడం జరిగింది. కార్యక్రమంలో అడ్వకేట్ ఖాదరయ్య, ఖాదర్‌బాబు, హరి, అయ్యావారయ్య, ఎస్‌పీఎల్ శ్రీనివాసులు, కృష్ణారెడ్డి, మస్తాన్, మధుబాబు, సుబ్బరాయుడు, వవిజయ్‌కుమారి, దుర్గ, పూర్వ విద్యార్థులు 80 మందికి పైగా ఈ ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్నారు.

## ఈనెల 23న కలికిరి మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

కలికిరి, ఆగస్టు 20, ప్రభాతవార్త:

కలికిరి మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఈనెల 23న ఉదయం 11 గంటలకు ఎంపీపీ వేంపల్లె నూర్జహాన్ అధ్యక్షతన సమావేశం జరుగుతుందని ఎంపీడీవో గంగయ్య తెలిపారు. సమావేశానికి మండలంలోని ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, అన్ని శాఖల అధికారులు హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని ఎంపీడీవో కోరారు. సమావేశానికి హాజరయ్యే వివిధ శాఖల అధికారులు తమ శాఖలకు సంబంధించి చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల సమాచారంతో హాజరుకావాలని ఎంపీడీవో తెలిపారు.

## సీఈఐఆర్ ద్వారా 110 మొబైల్ ఫోన్ల రికవరీ

### - జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్

కడప వైద్యవిభాగం, ఆగస్టు 20, ప్రభాతవార్త:

కేంద్ర ప్రభుత్వం డిపార్ట్‌మెంట్ ఆఫ్ టెలీ కమ్యూనికేషన్స్ (డీఓటీ) ఇటీవల నూతనంగా ప్రవేశపెట్టిన సీఐఈఆర్ (సెంట్రల్ ఎక్విప్‌మెంట్ రిజిస్టర్) ద్వారా జిల్లాలో 110 మొబైల్ ఫోన్లు రికవరీ చేసినట్లు జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ తెలిపారు. ఎవరైనా మొబైల్ ఫోన్‌ను పోగొట్టుకున్నా దొంగతనం చేయబడినా బాధితులు వెంటనే సీఐఈఆర్ పోర్టల్‌లో లేదా సమీప పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని జిల్లా ఎస్పీ సూచించారు.

## నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి శిక్షణ

కడప ఎడ్యుకేషన్, ఆగస్టు 20, ప్రభాతవార్త:

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో డీడీయూజీకేవై పథకం ద్వారా సీడప్ సౌజన్యంతో ఉన్నతతి స్కీంలో భాగంగా ఉపాధి హామీ పథకంలో వంద దినాలు పూర్తయిన కుటుంబాలలోని నిరుద్యోగ యువతకు ఉచిత శిక్షణ ఇస్తున్నట్లు నిహార్ స్కిల్ ఎడ్యుకేషన్ రీజనల్ కోఆర్డినేటర్ ఎన్.సుబ్బరామిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. నాలుగు నెలల కాల వ్యవధిలో ఉచితంగా కంప్యూటర్ హార్డ్‌వేర్, ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్, జూనియర్ సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్ కోర్సులలో శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. శిక్షణ సమయంలో ఉచిత వసతి, భోజన సదుపాయం కల్పించడం జరుగుతుంది. శిక్షణ అనంతరం కేంద్ర ప్రభుత్వంతో గుర్తించబడిన సర్టిఫికెట్ అర్హతను బట్టి ప్రైవేట్ సంస్థలో మంచి జీతంతో ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతున్నదన్నారు. అడ్మిషన్లు కోసం ఆసక్తి కలిగిన వారు కడపలోని జిల్లాకోర్టుఎదురుగా నిహార్ స్కిల్ ఎడ్యుకేషన్ 9063082227 నంబరును సంప్రదించాలని కోరారు.

## ఘనంగా ప్రపంచ దోమల దినోత్సవ వేడుకలు

కలికిరి, ఆగస్టు 20, ప్రభాతవార్త:



కలికిరిలోని జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలలో అన్నమయ్య జిల్లా జాతీయ ఆరోగ్యమిషన్ పర్యవేక్షణ అధికారి డా.లోకవర్ధన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. సర్ రొనాల్డ్ రాస్ అనే ఒక బ్రిటీష్ మిల్టరీ డా.మలేరియా జ్వరాన్ని కలుగ చేసే ప్లాస్మోడియం పరాన్నజీవులు ఆడ ఎనాఫిలిస్ దోమల జీర్ణాశయంలో ఉన్నాయని గుర్తించి మలేరియా జ్వరాల వ్యాప్తికి కారణం ఆడ ఎనాఫిలిస్ దోమలే అని మన ఇండియాలోని తెలుగు గడ్డ అయిన సికింద్రాబాద్ నుంచి ప్రపంచానికి చాటి చెప్పాడు. ఆరోజే 1987 ఆగస్టు 20వ తేదీ అందుకునే ప్రతి సంవత్సరం ఆగస్టు 20వ తేదీ అందుకనే ప్రతీ సంవత్సరం ఆగస్టు 20ని ప్రపంచ దోమల దినోత్సవంగా ప్రపంచ ఆరోగ్య సంస్థ పిలుపు మేరకు నిర్వహించకుంటున్నాము. ఇందుకుగాను 1902లో సర్ రొనాల్డ్ రాస్‌కు నోబెల్ బహుమతి ఇచ్చారు. ప్లాస్మోడియం పరాన్న జీవి జీవిత చక్రం దోమలో జరిగే పరిస్థితిని రాస్ సైకిల్ అంటారు. వైద్య శాస్త్రంలో సర్‌రొనాల్డ్ రాస్ సేవలు చిరస్మరణీయంగా ఉండిపోతాయి. కలికిరిలోని జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాల విద్యార్థులకు తెలిపారు. విద్యార్థులతో ప్రతిజ్ఞ ఆరోగ్య విద్యాధికారి మహమ్మద్ రఫీ చేయించారు. నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఆరోగ్య విద్యాధికారి మహమ్మద్ రఫీ, సబ్ యూనిట్ అధికారి ముజీబ్ బాషా, గురుకుల పాఠశాల ఉప ప్రధానోపాధ్యాయులు గాయత్రి, ఉపాధ్యాయులు మేడికుర్తి పీహెచ్‌సీ సూపర్ వైజర్ సారమ్మ, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## 12 మంది పేకాట రాయుళ్లు అరెస్ట్

ప్రొద్దుటూరు క్రైం, ఆగస్టు 20, ప్రభాతవార్త:

ప్రొద్దుటూరు హోమస్‌పేటలో ఆదివారం 12 మంది జూదరులను అరెస్టు చేసినట్లు త్రీటౌన్ సీఐ నారాయణ యాదవ్ తెలిపారు. ఆయన వివరాల మేరకు తమకు రాబడిన సమాచారం మేరకు తమ సిబ్బందితో దాడులు నిర్వహించి 12 మంది పేకాట రాయుళ్లను అరెస్టు చేయడం జరిగిందన్నారు. వారి వద్ద నుంచి రూ.1,28,150 నగదు సీజ్ చేయడం జరిగిందన్నారు. పేక ముక్కలు కూడా స్వాధీనం చేసుకున్నామన్నారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామస్తులు శాంతియుతంగా జీవించాలి

దువ్వూరు, ఆగస్టు 20, ప్రభాతవార్త:



గ్రామంలో ఎటువంటి ఫ్యాక్షన్, ఇతర అలజడులు లేకుండా ప్రశాంతంగా జీవించాలని దువ్వూరు ఎస్సై శ్రీనివాసులు అన్నారు. ఆదివారం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు మండల పరిధి లోని నారాయణపల్లె గ్రామంలో నాకా బంధీ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ఇరువర్గాలకు చెందిన ఇళ్లు, వామి దొడ్లు ప్రదేశాల్లో తనిఖీలు నిర్వహించారు. ఎటువంటి మారణాయుధాలు లభించ లేదు. అనంతరం గ్రామస్థులతో మాట్లాడుతూ ప్రజలు తమ పిల్లలను చక్కగా చదివించుకొని ఉన్నత స్థితికి చేరాలని తెలిపారు. ఫ్యాక్షన్ వల్ల ఇంత వరకు ఎవరూ బాగుపడలేదని చెడిపోయినవారే ఉన్నారన్నారు. వారిని గుర్తుంచు కొని ఎటువంటి తగాదాలు లేకుండా తమ పనులు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమం లో వివిధ పోలీసు స్టేషన్ల సిబ్బంది పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

దువ్వూరు, ఆగస్టు 20, ప్రభాతవార్త

మండల పరిధిలోని జిల్లా సరిహద్దు అయిన ఎడమడక వద్ద ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలయ్యాయి. ఎడమడకకు చెందిన సుబ్బయ్య, కృష్ణవేణిలు సైకిల్‌పై చాగలమర్రికి వెళ్లి తిరిగి ఎడమడకకు వస్తుండగా ద్విచక్ర వాహనం ఢీకొంది. దీంతో సైకిల్‌పై వెళ్తున్న వీరికి గాయాలయ్యాయి. వారిని చాగలమర్రిలోని కేరళ ఆసుపత్రిలో ప్రథమ చికిత్స చేసి మెరుగైన వైద్యం కోసం ప్రొద్దుటూరు ఆసుపత్రికి తరలించారు.

## గ్రూప్-1 విజేత ఆనంద్ తల్లిదండ్రులు ఆదర్శనీయులు

### స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వెంకటరత్నం

రాయచోటి ఆగస్టు 20, ప్రభాతవార్త



ఇటీవల ఏపీ ప్రభుత్వం విడుదల చేసిన గ్రూప్-1 ఫలితాలలో మంచి ర్యాంకు సాధించి ఎంపీడీవోగా ఎంపికైన రేపన. ఆనంద్ తల్లిదండ్రులు ఆదర్శనీయులని వై.ఎస్. ఆర్ కడప జిల్లా స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ విజయనగరం వెంకటపతి అన్నారు. స్థానిక శివాలయం వెనుక ఉన్న వారి ఇంటివద్ద ఆయన, ఆనంద్ కు శుభాకాంక్షలు తెలియజేసి తల్లిదండ్రులను సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విధి నిర్వహణలో అంకితభావంతో పేదల పక్షాన నిలబడి ఎటువంటి ప్రలోభాలకులోను కాకుండా పని చేసి మరిన్ని ఉన్నత పదవులు పొందాలని ఆశీర్వదించారు. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ లక్ష్మీప్రసాద్, వడ్డెర మేధావులు ఫోరం రాష్ట్ర కన్వీనర్ జీవానందం మాట్లాడుతూ ఇంతవరకు కుటుంబము అండగా నిలబడిందని ఇక నుండి మీకు కమ్యూనిటీ సహకరిస్తుందని మీ విధి నిర్వహణలో ధైర్యంగా విధులు నిర్వహించాలని అన్నారు. కార్యక్రమంలో ప్రభుత్వ ప్రైవేటు ఉపాధ్యాయులు, ఆర్.ఆంజనేయులు వెంకటేశ్వర్లు చెన్నమరాజు (చిట్టి)టి. రామాంజులు డి.శ్రీనివాసులు డి.శంకరప్రసాద్ వివిధ డిపార్ట్మెంట్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## ప్రజల సంపూర్ణ మద్దతు వైసీపీకే

### - చంద్రబాబు సొంత వార్డులో వైసీపీ విజయం

పులివెందుల రూరల్, ఆగస్టు 20, ప్రభాతవార్త :



చంద్రబాబు సొంత నియోజక వర్గంలో తాను కట్టుకుంటున్న వార్డులో సైతం వైసీపీ బలపరిచిన అభ్యర్థి విజయం సాధించడం చంద్రబాబునాయుడు నాయకత్వానికి సిగ్గుచేటు అని, ఏ ఎన్నికలు జరిగినా ప్రజల సంపూర్ణ మద్దతు వైకాపాకే ఉందని ఆదివారం వెలువడిన పంచాయతీ ఎన్నికల ఫలితాలపై పులి వెందుల మున్సిపల్ ఛైర్మన్ వరప్రసాద్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో వైకాపా నాయకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, ఆయన అందిస్తున్న పాలనపై ప్రజలకు ఎనలేని విశ్వాసం, నమ్మకం ఉన్నాయని ఈ పంచాయతీ ఎన్నికల్లో మరోసారి రుజువు చేయడం జరిగిందన్నారు. రాష్ట్రంలో ఏ ఎన్నికలు వచ్చినా వైఎస్ఆర్‌సీపీ ముందు ఇతర రాజకీయ పార్టీలు దిగదుడుపే అన్నారు. సంక్షేమ పథకాల పనితీరుకు ప్రజల సంపూర్ణ మద్దతు ఉందనడానికి నిన్న జరిగిన పంచాయతీ ఎన్నికల్లో వైఎస్ఆర్‌సీపీ బలపరిచిన అభ్యర్థులు విజయం సాధించడమే దీనికి తార్కాణం అనా న్నరు. పుంగనూరు వంటి ఘటనలతో ప్రజలను భయభ్రాంతులకు గురిచేసినా, అమలుకాని అపద్దాల మేనిఫెస్టో ప్రకటించినా, పోలీసు అధికారుల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీసినా, ఇరుకు సందుల్లో సభలు ఏర్పాటు చేసి మభ్యపెట్టినా ప్రజలు వైఎస ఆర్‌సీపీ వైపే ఉన్నారని తేటతెల్లమైందన్నారు. దీన్నిబట్టి చూస్తే 2024 ఎన్నికల్లో వైఎస్ఆర్‌సీపీ ప్రజల సంపూర్ణ మద్దతుతో కుప్పంతో సహా 175 స్థానాలలో విజయం సాధిస్తుందన్నారు. వార్డు, పంచాయతీల్లో విజయం సాధించలేని పార్టీ వై నాట్ పులివెందుల వంటి మాటలు హాస్యాస్పదం అని, ఇలాంటి ఫలితాలు పునరావృతం అయితే వై నాట్‌కుప్పం అనేది నిజం అవుతుందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీ సివిల్ సప్లైస్ డైరెక్టరు గంగాధర్‌రెడ్డి, కౌన్సిలర్లు పార్నపల్లె కిషోర్, కోడిరమణ, మైనార్టి నాయకులు ఓతూరు రసూల్, కోఆప్షన్ సభ్యుడు చంద్రమౌలి, ఇతర వైకాపా

## 80శాతం ఓటరు జాబితా పరిశీలన

గాలివీడు ఆగస్టు 20, ప్రభాతవార్త



మండలంలోని పూలకుంట బొరెడ్డి గారిపల్లె పంచాయితీలలో 214, 215, 216 పోలింగ్ కేంద్రాల పరిధిలో 80 శాతం ఓటరు జాబితా పరిశీలన జరిగిందని సర్పంచ్ పార్థసారథి రెడ్డి తెలిపారు. ఆదివారం బిఎల్ఓలు, బిఎల్ఏ లు మూడు పోలింగ్ కేంద్రాలలో ఓటరు పరిశీలన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా బియల్ఓ మాట్లాడుతూ ఓటరు పరిశీలనలో మిగిలిన 20శాతం డబుల్ ఎంట్రీ లు,మరణించిన వారు, గ్రామం వదిలిన వెళ్లిన వారు తొలగించుటకు చర్యలు చేపడుతున్నామని అన్నారు. కార్యక్రమంలో బిఎల్ఓలు భార్గవ, మస్తాన్ బి,షపాయతుళ్ళ బిఎల్.ఏలు నాగేశ్వరరావు, వెంకటరమణ, గ్రామ కమిటీ అధ్యక్షుడు వెంకట్రామిరెడ్డి టీడీపీ నాయకులు రామాంజులు రెడ్డి పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మికుల సంఘం అభివృద్ధికి కృషి


కడప వైద్య విభాగం, ఆగస్టు 20, ప్రభాతవార్త:



కడప నగరంలోని ఎర్రముక్కపల్లి దగ్గర ఉన్న భవన నిర్మాణ కార్మికుల సంఘం సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వైస్ ప్రెసిడెంట్ కె.శ్రీనివాసులు మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల సంఘం అభివృద్ధికి పాటుపడతా మన్నారు. సంఘం అధ్యక్షులు అన్నారెడ్డి శివారెడ్డి ఆకస్మికంగా మరణించినందుకు, సంఘానికి ఆయన చేసిన సేవలు మరువలేమన్నారు అనంతరం అన్నారెడ్డి శివారెడ్డి చిత్రపటానికి పూలు వేసి, నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రటరీ రాజేంద్ర, ట్రెజరర్ ఎల్లారెడ్డి, కార్యవర్గ సభ్యులు సుబ్బారెడ్డి, రమణా యాదవ్, రామయ్య, వై.చెన్నయ్య, జాఫర్, పి.నెట్టికుంటి, సత్య, జయరామిరెడ్డి, కొండారెడ్డి, ఎం.శీను, ఓబులేసు, రంగ నాయకులు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## తలసేమియా చిన్నారుల కోసం రక్తదాన శిబిరం

రాజుపాళెం, ఆగష్టు20, ప్రభాతవార్త :



రక్తదానంతో ఎందరో ప్రాణాలు కాపాడటం కోసం రక్తం దానం చేయుటకు ముందుకు వచ్చిన వారి ప్రాణత్యాగం మరువరానిదని రాష్ట్ర బిసి సంక్షేమసంఘం అధ్యక్షులు చల్లా రాజ గోపాల్ అన్నారు. మండల పరిదిలోని కొర్రపాడు గ్రామంలో ఫ్రెండ్సు బ్లడ్ డోనర్స్ పౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిభిరంను చల్లారాజ గోపాల్ ప్రారంభించారు. ఈశిభిరంలో 30 మంది రక్తదానం చేసినవారిని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంను పౌందర్ మహమ్మద్ ఉమర్ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో ఎర్పాటు చేశారు,ప్రభుత్వ బ్లడ్‌బ్యాంకు డాక్టరు ప్రసన్న సిబ్బం ది రక్తమును సేకరించారు.ఈకార్యక్రమంలో మహబూబ్‌షరీఫ్, మహబూబ్‌ఫీర్, నాగార్జున, జిలాన్, దత్తు, బాబాఫకృద్దీన్, సుబ్బరాయుడు పాల్గొన్నారు.

## నిరాశ్రయులకు అన్నదానం

కడప వైద్య విభాగం, ఆగస్టు 20, ప్రభాతవార్త:



కడప నగరంలోని జడ్పీ ఆఫీస్ దగ్గర ప్రేమాలయం నిరాశ్రయుల వసతి గృహంలో మౌలానా ఎడ్యుకేషనల్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు షేక్ అబ్దుల్ షబ్బీర్ ఆధ్వర్యంలో ప్రపంచ ఫొటో గ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకొని అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సొసైటీ ప్రెసిడెంట్ షబ్బీర్ మాట్లాడుతూ ఫొటో అనేది మన జీవితంలో మరుపురాని జ్ఞాపకాలతో ఎంతో ఉత్తేజ పరుసత్తుందన్నారు. సీనియర్ ఫ్రీలాన్స్ ఫొటోగ్రాఫర్‌గా తమ తండ్రి స్వర్గీయ రాయల్ రషీద్ దాదాపు 60 సంవత్సరాలు ఫొటోగ్రఫీ రంగంలో అద్భుతమైన సేవలు అందించి అందరి మన్ననలు పొందడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రాయల్ రషీద్ కుటుంబ సభ్యులు, ఆశ్రమం మేనేజర్ వి.శ్రీనివాసులురెడ్డి, కేర్ టేకర్ ఎస్ఎం రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రావణ మాసంలో వాసవి మాతకు విశేష పూజలు ప్రీతికరం

### మహిళా మండలి స్టేట్ ఉపాధ్యక్షురాలు కొండపల్లి శ్రీదేవి



బద్వేలు అర్బన్, ఆగస్టు 20, ప్రభాతవార్త

శ్రావణమాసంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించడం వలన అనేక శుభ ఫలితాలు సిద్ధిస్తాయని ఆర్యవైశ్య మహిళా మండలి స్టేట్ ఉపాధ్యక్షురాలు కొండపల్లి దేవి,జిల్లా జనరల్ సెక్రెటరీ దేవత లలిత, సెక్రటరీ గంగిశెట్టి ధనమ్మ, వనిత క్లబ్ మాజీ అధ్యక్షురాలు పత్తి రమాదేవి, వల్లం కొండు ధనలక్ష్మి,కుప్పం శర్వాణి,పబ్బతి శ్రీదేవి, డి, శిరీష, అవోప మహిళా విభాగ్ అధ్యక్షరాలు సముద్రాల మాధవి లత, తో పాటు పలువురు మహిళలు అన్నారు, ఆదివారం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారికి ఆర్యవైశ్య మహిళా మండలి కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో వాసవి మాతకు కుంకుమార్చన తోపాటు వివిధ రకాల ప్రత్యేక పూజలను అంగరంగ వైభవంగా నిర్వహించారు, అనంతరం, అమ్మవారి సన్నిధిలో డిప్పులో పేర్లు వచ్చిన ఐదు మంది మహిళలకు వడి బియ్యం వల్లింపు కార్యక్రమాన్ని నిర్వహించారు,అలాగే ఆర్యవైశ్య మహిళా మండలి అధ్యక్షురాలు చింతకుంట ధనలక్ష్మి ఆర్టిసి రిటైర్డ్ ఎంప్లాయ్ కృష్ణమూర్తిల వివాహ వార్షికోత్సవం సందర్భంగా పలువురు మహిళలు వారికి అమ్మవారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం శాలువాతో సత్కరించి వారికి ప్రత్యేక ప్రసాదాలను అందజేశారు, ఆర్యవైశ్య మహిళా మండలి స్టేట్ ఉపాధ్యక్షురాలు కొండపల్లి దేవి మాట్లాడుతూ గత సంవత్సర రోజులు పాటు ఆర్యవైశ్య మహిళా మండలి అధ్యక్షురాలుగా చింతకుంట ధనలక్ష్మి అనేక సేవా కార్యక్రమాలను పలువురు మహిళలతో కలిసి నిర్వహించడం జరిగిందనారు,ఆమె చేసిన సేవలను వారు అభినందిస్తూ వారికి వివాహ వార్షికోత్సవం శుభాకాంక్షలు తెలియజేశారు,ఈ కార్యక్రమంలో ఉరిమి పద్మావతి గొంట్ల కుమారి వి, ధనమ్మ మెంట లక్ష్మీనారాయణమ్మ బచ్చు నాగలక్ష్మి పెసల శ్రీవాణి,తులసి లక్ష్మీ దేవి,జే,పద్మా, వసుందర, యల్లనూరు పద్మావతి, సుప్రజ, చిప్పగిరి వెంకటసుబ్బమ్మతో పాటు పలువురు మహిళలు పాల్గొన్నారు.

## నడక సంపూర్ణ ఆరోగ్యానికి దోహదం చేస్తోంది

### వాకర్స్ ఇంటర్నేషనల్ ఏరియా వైస్ ప్రెసిడెంట్ మాధవరావు



రాజంపేట అర్బన్, ఆగస్టు 20

ప్రభాతవార్త

ప్రస్తుత జనజీవన స్రవంతిలో యాంత్రిక జీవితంలా మారిందని ప్రతిరోజు ప్రతిఒక్కరు కనీసం కొంతసేపు అయినా నడకను అల వాటు చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని వాకర్స్ ఇంటర్నేషనల్ ఎపి తెలంగాణ ఏరియా ప్రెసిడెంట్ మాధవరావు పేర్కొన్నారు. ఆదివారం శాన్వి ఇంట ర్నేషనల్ స్కూల్లో వాకర్స్ ఇంటర్నేషనల్ క్యాబినెట్ మీటింగ్ జరిగింది. వాకర్స్ ఇంటర్నేషనల్ మాజీ జిల్లా ఛైర్మన్ శరత్‌కుమార్‌రాజు, కోనేటి రవిరాజు ఆధ్వ ర్యంలో జరిగింది. ఈ సందర్భంగా మాధవరావు మాట్లాడుతూ నడక వల్ల ఆరో గ్యపరంగా ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయన్నారు. ప్రతిరోజు కనీసం 45 నిము షాలు వాకింగ్ చేయడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చునన్నారు. బిపి, షుగ ర్, హార్ట్‌టాక్ రాకుండా నివారించుకునే అవకాశం ఉంటుందన్నారు. ఈ సంద ర్భంగా వాకర్స్ ఇంటర్నేషనల్ ఫాస్ట్ రీజనల్ కౌన్సిలర్ కె.శరత్‌కుమార్‌రాజు చేసి న సేవలను గుర్తించి మాధవరావు సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఫాస్ట్ ఏరి యా వైస్ ప్రెసిడెంట్ కోనేటి రవిరాజు, సుధాకర్‌రెడ్డి, ఫాస్ట్ డిస్ట్రిక్ గవర్నర్ జెఆర్ ప్రతాప్, కృష్ణప్రసాద్, పిఆర్‌ఒ గోపి ప్రసాద్, భాస్కర్‌రెడ్డి, చేజర్ల సుబ్రమణ్యం రాజు, వార్ ప్రతినిధులు సుబ్బరామరాజు, విశ్వనాధ్‌రాజు, సురేంద్రబాబు, విశ్వనాధ్‌రెడ్డి, డాక్టర్ పెంచలయ్య, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## భవిష్యత్తు గ్యారింటీ తెలుగుదేశం పార్టీ..!!



చిట్వేలి, ఆగస్టు 20 ప్రభాతవార్త

ఆంధ్ర రాష్ట్ర ప్రజల భవిష్యత్తుకు గ్యారెంటీ తెలుగుదేశం పార్టీ దేనని టిడిపి రైల్వేకోడూరు నియోజకవర్గ బాధ్యులు కస్తూరి విశ్వనాథ నాయుడు అన్నారు. ఆదివారం మండల పరిధిలోని మైలపల్లి గ్రామం వడ్డెపల్లెలో మాజీ సర్పంచ్ తమ్మిశెట్టి శ్రీనివాసులు ఆధ్వర్యంలో తెలుగుదేశంపార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మహాశక్తి కార్యక్రమాన్ని కస్తూరి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపి అధికారం చేపట్టిన వెంటనే ప్రతి కుటుంబానికి ఉచితంగా 3 సిలిండర్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ప్రతి కుటుంబంలో చదివే పిల్లలందరికి సంవత్సరానికి రూ.15 వేల చొప్పున నగదు, 18 సంవత్సరాలు నిండిన మహిళలకు ప్రతినెల రూ.1500లు టిడిపి ప్రభుత్వం అందిస్తుందని ఆయన ప్రజలకు వివరించారు. పెరిగిన విద్యుత్తు, గ్యాస్, నిత్యావసర వస్తువుల ధరలను తగ్గిస్తామని హామీ ఇచ్చారు. పిల్లల భవిష్యత్తుకు గ్యారంటీ ఇచ్చే నాయకుడైన చంద్రబాబును తిరిగి ముఖ్యమంత్రి చేయడం ఎంతైనా అవసరం ఉందని, విలువైన తెలుగుదేశంపార్టీ మహిళా నాయకురాలు ఇవ్వాలన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో తెలుగుదేశంపార్టీ మహిళా నాయకురాలు అనిత దీప్తి, రాజంపేట పార్లమెంట్ ఉపాధ్యక్షురాలు వాణి, బాలకృష్ణ, పుల్లెల రమేష్, కొమ్మ శివ, లోకేష్, రవిరాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పురుషుల కళాశాలలో కెరీర్ గైడెన్స్‌పై అవగాహన సదస్సు



కడప, ఆగస్టు 20 ప్రభాతవార్త :

ప్రభుత్వ పురుషుల కళాశాలలోని కెరీర్ గైడెన్స్ శాఖ మరియు యువజన శాఖ వారి ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రిన్సిపాల్ డా. జి రవీంద్రనాథ్ కార్యక్రమాన్ని ప్రారంభిస్తూ విద్యార్థులు భవిష్యత్తు పట్ల అవగాహన కలిగి ప్రణాళికతో ముందుకు కొనసాగాలని సూచించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి స్టెప్ సీఈవో సాయి గ్రేస్ మాట్లాడుతు ప్రభుత్వం ప్రవేశపెడుతున్నటువంటి అనేక కార్యక్రమాల ద్వారా విద్యార్థులు విద్యతో పాటు ఉపాధి అవకాశాలను కూడా పొందవచ్చని తెలియజేశారు. కృషి విజ్ఞాన కేంద్రం నుండి డాక్టర్ ప్రశాంతి మాట్లాడుతూ చక్కని ప్రణాళికతో విద్యార్థులు చదవటం ద్వారా అలాగే ఉన్న అవకాశాలను తెలుసుకొని ముందుకెళ్లడం ద్వారా మంచి ఉద్యోగంలో మంచి హోదాలో పనిచేసే దానికి అవకాశం ఉంటుందని తెలియజేశారు. కార్యక్రమం కోఆర్డినేటర్ డాక్టర్ నాగేంద్రకుమార్ మాట్లాడుతూ ఉన్నత ఆశయాలతో యువత ముందుకు వెళ్లాలని సూచించారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ వై సావిత్రి మాట్లాడుతూ విద్యార్థులు ప్రభుత్వం వారి నైపుణ్య ద్వారా నైపుణ్యాలను ఏర్పరచుకుంటే మంచి అవకాశాలు ఉంటాయని తెలియజేశారు. కార్యక్రమంలో అధ్యాపకులు పి రవి శేఖర్ అనిత, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమంలో ముఖ్య అతిథి మరియు ప్రిన్సిపల్ సార్ గారి చేతుల మీదుగా ప్రభుత్వం వారు ముద్రించినటువంటి ఉద్యోగ సంబంధిత సమాచార విద్యార్థులకు అందజేశారు.

## కుటుంబ సభ్యుల ప్రోత్సాహంతోనే విజయం సాధించా

### డిఎస్పీగా ఎంపికైన బొంత పావని యాదవ్



ప్రొద్దుటూరు, ఆగస్టు 20, ప్రభాతవార్త

తన కుటుంబ సభ్యుల ప్రోత్సాహంతోనే గ్రూప్ వన్ పరీక్షలో విజయం సాధించి డిఎస్పీగా ఎంపికయ్యానని బొంత పావని యాదవ్ పేర్కొన్నారు. ఆదివారం శ్రీకృష్ణాలయ యాదవ సేవా సంఘం ఆధ్వర్యంలో ఆమెకు ఘనంగా సన్మానం చేశారు. సందర్భంగా ఆమె మాట్లాడుతూ లక్ష్యం ఎంత కఠినమైనదనా వెనకడుగు వేయరాదని తెలిపారు. గ్రూప్ 1 పరీక్షలో డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ గా ఎంపికైన బొంత పావని యాదవ్ పేర్కొన్నారు. విజయం సాధించడానికి అమ్మానాన్నలతో పాటు తన మామ సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు చల్లా రాజగోపాల్ తన భర్త మహేష్ యాదవుల ప్రోత్సాహం మరువలేనిది అన్నారు. ఈ సందర్భంగా చల్లా రాజగోపాల్ మాట్లాడుతూ తమ కుటుంబంలో పావని కోడలుగా అడుగు పెట్టడం తన కుటుంబం చేసుకున్న అదృష్టం అన్నారు ఆమె సాధించిన విజయం తనకు ఎంతో సంతోషాన్ని గౌరవాన్ని ఇచ్చిందన్నారు ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య బీసీ సమాఖ్య వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ లక్ష్మీనరసయ్య నువ్వు మాట్లాడుతూ లక్షల మంది పాల్గొనే పోటీ పరీక్షలలో విజయం సాధించడం సులువైన పని కాదన్నారు అలాంటి విజయాన్ని అందుకున్న పావని డీఎస్పీగా ఎంపిక ఇవ్వడం అభినందనీయమన్నారు. సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు బిసి ప్రజా చైతన్య సమాఖ్య బొర్రా రామాంజనేయులు మాట్లాడుతూ మిత్రుడు చల్లా రాజగోపాల్ కోడలు పావని డీఎస్పీగా ఎంపిక అవ్వడం తన విధి నిర్వహణలో వెనుకబడిన వర్గాల ప్రజలకు న్యాయం చేసే దిశగా పనిచేయాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం బిసి సంఘాలు కుల సంఘాల ఆధ్వర్యంలో ఆమెకు ఘనమైన సన్మానం చేశారు-ఈ కార్యక్రమంలో సీమాంధ్ర బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు, శ్రీకృష్ణాలయ కమిటీ అధ్యక్షుడు చల్లా రాజగోపాల్ యాదవ్, మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, పట్టణ ప్రముఖ వైద్యులు సోమా లక్ష్మీ నరసయ్య, నాగార్జున, నాగ రవీంద్ర, సందు శివ నారాయణ, ఎస్సై హైమావతి, పెద్ద ఎత్తున బిసి సోదరులు పాల్గొన్నారు.

## నిరాశ్రయుల వసతి గృహానికి 3 ఫ్యాన్లు వితరణ

### బద్వేల్ వాసవి, వనిత క్లబ్ సేవలు అభినందనీయం

### వాసవి క్లబ్ గవర్నర్ తల్లం సుధాకర్



బద్వేలు అర్బన్, ఆగస్టు 20

ప్రభాతవార్త :


బద్వేల్ పట్టణంలోని గత అనేక సంవత్సరాలుగా వాసవి, వనితా,క్లబ్ సభ్యులు దాతల సహకారంతో అనేక సేవా కార్యక్రమాలు చేపట్టడం సంతోషకరం అని వాసవి క్లబ్ గవర్నర్ తల్లం సుధాకర్ అన్నారు,వాసవి క్లబ్, గవర్నర్ తల్లం వెంకట సుధాకర్ ఆనంద నిలయం ను సందర్శించిన, సందర్భంగా ఆనందాన్నిలయం నిరాశ్రయుల ఆశ్రయం కొరకు వాసవి క్లబ్ మరియు వనిత క్లబ్ బద్వేలు వారి ఆధ్వర్యంలో నిరాశ్రయుల కొంకు మూడు సీలింగ్ ఫ్యాన్లు మరియు పండ్లు ఫలహారములు వితరణ చేయడం జరిగింది.అదే విధంగా సిద్దవటం రోడ్ లోని షాలోమ్ అనాధాశ్రమం లోని చిన్న పిల్లలకి చదువుకు సంబంధించిన విద్యా సామాగ్రి, మరియు పండ్లు పలహారములు వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ ప్రెసిడెంట్ చిందుకూరి వెంకట శివకుమార్, సెక్రటరీ యాదాల పవన్ కుమార్ ట్రెజరర్ పెసల సుధాకర్ వనిత క్లబ్ ప్రెసిడెంట్ తులసి రాధిక సెక్రటరీ పెసల శ్రీవాణి ట్రెజరర్ ముచ్చర్ల లక్ష్మీదేవి మాజీ వనిత క్లబ్ ప్రెసిడెంట్ తిరువీధి సుజాత ఓలేటి వాణి కమిటీ మెంబర్స్ వెంకటరమణ వెంకట సందీప్ జోన్ చైర్మన్ త్రి వీధి మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు, ఈ సందర్భంగా వాసవి క్లబ్ గవర్నర్ తల్లం సుధాకర్ మాట్లాడుతూ బద్వేల్ ప్రాంతంలో అనేక సంవత్సరాలుగా వాసవి, వనిత క్లబ్ ఆధ్వర్యంలో అనేక రకాల సేవా కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని నిరుపేద ప్రజలకు వాసవి వనిత క్లబ్ ఆసరాగా నిలిచిందన్నారు, ముఖ్యంగా ఆనంద నిలయం నిరాశ్రయుల వసతి గృహంలో ఉన్నటువంటి అనాధ వృద్ధులకు అవసరమైన సీలింగ్ ఫ్యాన్స్‌ను వాసవి, వనిత క్లబ్బులు ముందుకు వచ్చి వితరణ చేయడం సంతోషకరమన్నారు, రాబోవు రోజుల్లో కూడా వాసవి వనిత క్లబ్బుల ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు చేపట్టేందుకు కృషి చేస్తామన్నారు అనంతరం బద్వేల్ పట్టణంలో వాసవి వనిత క్లబ్ సభ్యులు చేస్తున్న సేవలను గవర్నర్ తల్లం సుధాకర్ అభినందించారు, ఈ కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకులు పిడతల రవికుమార్ షాలోం అనాధ పిల్లల ఆశ్రమం నిర్వాహకులు దేవసుధాతో పాటు పలువురు పాల్గొన్నారు.

## మైనర్ బాలిక అదృశ్యం కేసు నమోదు

నందలూరు, ఆగస్టు 20 ప్రభాతవార్త

నందలూరు మండలం నాగిరెడ్డిపల్లె మేజర్ పంచాయతి పరిధిలోని నాగిరెడ్డిపల్లె గ్రామంలో నివాసం ఉంటున్న కొమటిగుంట నాగలక్ష్మీ, మల్లికార్జున దంపతుల కుమార్తె కొమటిగుంట జాహ్నవి(17) ఇంటర్మీడియట్ పరీక్షలు పూర్తి చేసుకుని వైష్ణవి డిగ్రీ కళాశాలలో (బిబిఎ) మొదటి సంవత్సరం రాజంపేటలో చదువుతూ ఉండే అమ్మాయి శనివారం మధ్యాహ్నం 11.30 గంటలకు సచివాలయం-3 వద్ద ఉన్న వాళ్ల మేనత్త ఇంటికి వెళ్లి వస్తామని చెప్పి ఇంటి నుండి వెళ్లిందని, 12 గంటలకు మేనత్తకు ఫోన్ చేయగా అమ్మాయి రాలేదని చెప్పడంతో అప్పటి నుండి వెతికినా కనపడలేదని పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేయడం జరిగిందని వారు తెలిపారు. కుటుంబ సభ్యులు చేసిన ఫిర్యాదును పోలీసులు స్పందించలేదని స్టేషన్ ఎదుట దీక్షకు బైఠాయించారు. రోడ్డుకిరువైపులా వాహనాలు ఆగిపోవడంతో రాజంపేట రూరల్ సిఐ పుల్లయ్య, ఎస్ఐ అబ్దుల్ జహీర్‌లు వచ్చి బాధితులతో మాట్లాడి వీలైనంత త్వరలో న్యాయం జరిగేలా చూస్తామని వారికి తెలపడంతో దీక్ష విరమింపజేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## ఘనంగా ప్రపంచ మానవతా దినోత్సవం




పోరుమామిళ్ళ రూరల్, ఆగస్టు 20ప్రభాతవార్త:

పోరుమామిళ్ళలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ నరేష్ ఆధ్వర్యంలో ఆదివారం జాతీయ సేవా పథకంలో భాగంగా ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ కళ్యాణ్‌కుమార్ పర్యవేక్షణలో ప్రపంచ మానవతా దినోత్సవం వివేకానంద సేవాశ్రమంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర భంగా కళాశాలప్రిన్సిపల్ డాక్టర్ నరేష్ మాట్లాడుతూ అందరు సోదరభావంతో సర్వమానవ సమానత్వం పాటిస్తూ ప్రజలలో మానవతా వాద దృక్పదాన్ని పెంపొందించాలని కోరారు. అనంతరం రూ. 10,000ను వివేకానంద సేవాశ్రమంకు విరాళం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆ శ్రమ నిర్వాహకురాలు తులసి, ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## దుంపలగట్టు గ్రామంలో నాకాబందీ నిర్వహించిన ఎస్.ఐ. రాజరాజేశ్వర్ రెడ్డి



ఖాజీపేట, ఆగస్టు 20,

ప్రభాతవార్త

కడప జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ ఆదేశాల మేరకు మైదుకూరు డి ఎస్పి వంశీధర్ గౌడ్, మైదుకూరు రూరల్ సిఐ శ్రీనాథ్ రెడ్డి పర్యవేక్షణలో ఖాజీ పేట ఎస్సై రాజరాజేశ్వర రెడ్డి తన సిబ్బందితో కలసి ఆదివారం ఖాజీపేట మం డలంలోని అత్యంత సమస్యాత్మక గ్రామంగా పేరుపొందిన దుంపలగట్టు గ్రామంలో నాకాబంది నిర్వహించారు. గ్రామంలో ఉన్నటువంటి ఫ్యాక్షన్ లీడర్లు, రౌడీషీటర్ల ఇండ్లలో తనిఖీలు నిర్వహించారు, ఈ సందర్భంగా ఎస్సై రాజరాజేశ్వర రెడ్డి గ్రామస్థులతో మాట్లాడుతూ ఫ్యాక్షన్‌కి పాల్పడితే ఎంతటి వారినైనా ఏ పార్టీ వారినైనా వదిలే సమస్యే లేదని , కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. అందరూ సత్ప్రవర్తనతో మెలగాలని, ఎలాంటి స్థితిలో ఆవేశాకావేశాలకి లోనయి గొడవలకు దిగి జీవితాలను కేసుల మయం చేసుకోవద్దని మీపైన మీ కుటుంబాలు ఆధారపడి ఉన్నాయన్న విషయాన్ని మరచిపోవద్దని కోరారు. నాకాబందీలో ఎస్సై రాజరాజేశ్వర రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

## రోడ్ల విస్తరణ పెండింగ్ నిధులు విడుదల



రవికుమార్‌రెడ్డి, జడ్పీటీసీ సభ్యుడు.

వేంపల్లె, ఆగస్టు 20, ప్రభాతవార్త :

వేంపల్లె పట్టణాభివృద్ధిలో భాగంగా కడప-పులివెందుల, వేంపల్లె-గండి రోడ్ల విస్తరణకు సంబంధించి పెండింగ్ నిధులు ఆదివారం విడుదలైనట్లు జడ్పీటీసీ సభ్యుడు ఎం.రవికుమార్‌రెడ్డి తెలిపారు. ఆయన మాట్లాడుతూ వేంపల్లె పట్టణ సుందరీకరణకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డిలు కృషి చేస్తున్నారని పులివెందుల తహా వేంపల్లె అభివృద్ధికి సహకరించడం జరిగిందన్నారు. రోడ్ల విస్తరణ కింద బాధితులకు పెండింగ్‌లో ఉన్న దాదాపు రూ.14కోట్ల నిధులను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిందన్నారు. జిల్లా కలెక్టరు విజయరామరాజు, పాడా ఓఎస్డీ అనీల్‌కుమార్‌రెడ్డిల చొరవతో ఈ నిధులు విడుదలైనట్లు వివరించారు. ఇప్పటికే ఫైర్‌స్టేషన్, వైఎస్ఆర్ పార్కు, జడ్పీ బాలుర, బాలికల ఉన్నత పాఠశాలలు నిర్మితమై ఉండగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఉర్దూ జూనియర్ కళాశాల భవన నిర్మాణాలు శరవేగంగా పనులు జరుగుతున్నాయన్నారు. అలాగే గిడ్డంగివారిపల్లె రిజ్వాయరు కింద ముంపునకు గురైన భూములకు సంబంధించి రూ.8కోట్లు, అలవలపాడు లిఫ్ట్ ఇరిగేషన్ కింద ముంపునకు గురైన భూములకు సంబంధించి రూ.2కోట్లు పరిహారం కింద రైతుల ఖాతాల్లో జమ అయిందన్నారు. దివంగత వైఎస్ఆర్ హయాంలో వేంపల్లె మండలం అభివృద్ధి చెందగా, తనయుడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. అందుకు పూర్తి సహాయ, సహకారాలు అందిస్తున్న కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి సేవలు మరువలేనివని తెలిపారు. జిల్లా అభివృద్ధితో పాటు వేంపల్లె మండలాభివృద్ధికి ఎంపీ కృషి ఎనలేనిదనా ఆయన ధన్యవాదాలు తెలిపారు.

## గ్రామ వార్డు సచివాలయ హెల్త్ సెక్రటరీలకు పనిభారాన్ని తగ్గించాలి





రాయచోటి టౌన్, ఆగస్టు 20 ప్రభాతవార్త :

గ్రామ వార్డు సచివాలయ హెల్త్ సెక్రటరీ లకు పనిభారాన్ని తగ్గించాలని మూడేళ్ల సర్వీస్ పూర్తిచేసిన హెల్త్ సెక్రెటరీలకు ప్రమోషన్లు ఇవ్వాలని, 80 రకాల మొబైల్స్ యాప్స్ పనిభారాన్ని తగ్గించాలని, క్షేత్రస్థాయి ఎ.ఎన్.ఎంలకు బయోమెట్రిక్ హాజరునుండి మినహాయించాలని, ఏపీ గ్రామ వార్డు సచివాలయ హెల్త్ సెక్రటరీస్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.లీలావతి డిమాండ్ చేశారు ఆదివారం అన్నమయ్య జిల్లా రాయచోటిలోని ఏఐటీయూసీ కార్యాలయంలో గ్రామ వార్డు సచివాలయ హెల్త్ సెక్రెటరీస్ అసోసియేషన్ అన్నమయ్య జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది ఈ సమావేశానికి అతిథిగా హాజరైన లీలావతి మాట్లాడుతూ 3వేల జనాభాకు ఒక ఎ.ఎన్.ఎంను నియమించాలని, అధికారులు వేసే సమావేశాలు సమన్వయంతో డ్యూటీ సమయంలో వేయాలని, ట్రాన్స్ ఫర్స్ ఇవ్వాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం హెల్త్ సెక్రటరీలకు 2022 పి.ఆర్.సి ప్రకారం రెగ్యులర్ ఎఎన్ఎంతో సమానంగా వేతనాలు, లీవులు, సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రతిరోజు 80 రకాల యాపులలో డేటాను అప్లోడ్ చేయాల్సి వస్తుందని, ప్రభుత్వం ఇచ్చిన ట్యాబ్లు నాణ్యత లేక ఇబ్బందులు ఎదురవుతుంటే పై అధికారులు మాత్రం ఎఎన్ఎంలను భాద్యుల్ని చేస్తూ మెమోలు ఇస్తున్నారని విమర్శించారు. తక్షణం యాపుల పనిభారాన్ని తగ్గించి నాణ్యమైన ట్యాబ్లను ఇవ్వాలని కోరారు. ఇష్టానుసారం ఆన్లైన్ సమావేశాలు నిర్వహిస్తున్నారని, విధి నిర్వహణలో సమయంలో మాత్రమే సమావేశాలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. సచివాలయ హెల్త్ సెక్రెటరీలకు వైద్య ఆరోగ్యశాఖ నిబంధనల మేరకు మూడేళ్లు సర్వీస్ దాటిన వారిని గ్రేడ్ 3 నుండి మెరిట్ ప్రాతిపదికన ప్రమోట్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ, ఏపీ అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్స్ అసోసియేషన్ ఏఐటీయూసీ జిల్లా కో కన్వీనర్ సరోజనమ్మ ఏఐటీయూసీ రాయచోటి పట్టణ కార్యదర్శి పుల్లయ్య రెడ్డికల, ఉషారాణి, శ్రీవిద్య,యల్లమ్మ, రాణెమ్మ, ధనమ్మ , తదితరులు పాల్గొన్నారు

## డిఎస్పీ పల్లెం శ్రీనివాసులను సత్కరించిన

### ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి



బద్వేలు అర్బన్, ఆగస్టు 20, ప్రభాతవార్త

గోపవరం మండలానికి చెందిన పల్లెం శ్రీనివాసులు గ్రూప్ వన్ పరీక్ష ఫలితాలలో డీఎస్పీగా నియమితులైన పల్లెం శ్రీనివాసులు ని ఆదివారం ఎమ్మెల్సీ డి,సి గోవింద రెడ్డి , బద్వేల్ మున్సిపాలిటీ చైర్మన్ వా కమల రాజగోపాల్ రెడ్డి, మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్ కల్లూరు రమణారెడ్డి, తో పాటు పలువురు నాయకులు శాలువా పూలమాలలతో సత్కరించి అభినందనలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి మాట్లాడుతూ బద్వేల్ ప్రాంతంలో గ్రూప్ వన్ పరీక్ష ఫలితాలలో ఇరువురుకి డీఎస్పీగా నియమితులు కావడం చాలా సంతోషకరమన్నారు, పల్లెం శ్రీనివాసులు పోలీస్ వ్యవస్థలో ప్రజలకు మంచి పోలీసు సేవలు అందించాలని,వారిని అభినందించారు,ఈ కార్యక్రమంలో శ్రీ మల్లెం కొండేశ్వర స్వామి దేవస్థానం ట్రస్ట్ బోర్డు చైర్మన్ గోవిందరెడ్డి, పంగా చెన్న కృష్ణారెడ్డి గానుగపెంట శ్రీనివాసులు ప్రభాకర్ రెడ్డి తోపాటు పలువురు వైకాపా నాయకులు పాల్గొన్నారు.

## వంగిమళ్ళలో ముమ్మరంగా ఓటరు వెరిఫికేషన్ కార్యక్రమం



వీరబల్లి, ఆగస్టు 20 ప్రభాతవార్త :

మండలంలోని వంగిమళ్ల గ్రామంలోని వంగిమళ్ళ కస్పా, పెద్దహరిజనవాడ, నాగిరెడ్డిగారిపల్లె లో ఆదివారం వీరబల్లి తహాశీల్దార్ ఆదేశాల మేరకు వంగిమళ్ళ బీఎల్ఓ బాబ్జీ ఓటర్ వెరిఫికేషన్ చేపట్టారు. ఓటర్ వెరిఫికేషన్ కు ఆదివారంతో చివరి రోజు కావడంతో బిఎల్‌ఓ బాబ్జీ సెలవు దినం అయినా కూడా ప్రతి ఇల్లు తిరిగి ఓటర్ల తో మాట్లాడుతూ పక్కాగా ఓటర్ల వెరిఫికేషన్ కార్యక్రమం చేపట్టారు. ఓటర్ కు ఆధార్ లింక్ తోపాటు మృతి చెందిన వారి వివరాలను కూడా సేకరించారు. ఓటర్ వెరిఫికేషన్ కార్యక్రమం దాదాపు వంద శాతం పూర్తి చేసినట్లు బీఎల్ఓ బాబ్జీ తెలిపారు. ఈ ఓటర్ వెరిఫికేషన్ కార్యక్రమంలో టిడిపి పెద్దహరిజనవాడ బూత్ కన్వీనర్ చెన్నూరి క్రిష్ణయ్య, టిడిపి నేతలు మాతంగి రవి కుమార్, పెద్దివీటి ఆంజనేయులు పాల్గొన్నారు.

## రానున్న ఎన్నికల్లో వైఎస్ఆర్‌సిపి క్లీన్‌స్వీప్‌కు ఇదే సంకేతం

### మలిశెట్టి వెంకటరమణ



చిట్వేలి, ఆగస్టు 20 ప్రభాతవార్త

2024లో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్ఆర్‌సిపి క్లీన్‌స్వీప్‌కు నేడు వెలువడ్డ పంచాయతి ఎన్నికల ఫలితాలు సంకేతమని వైసిపి రాష్ట్ర కార్య వర్గ సభ్యులు మలిశెట్టి వెంకటరమణ అన్నారు. ఆదివారం చిట్వేలిలో పత్రికా విలేకరులతో మాట్లాడుతూ ఎన్నిక ఏదైనా ఫ్యాన్ గాలిదే ప్రభంజనమన్నారు. నేడు వెలువడ్డ సర్పంచ్, ఉపసర్పంచ్ ఎన్నికల్లో 85 శాతం పైగా వైఎస్ఆర్‌సిపి కైవసం చేసుకుందన్నారు. ప్రజలకు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పట్ల ఎంత అభిమానం ఉందో ఇదే రుజువని అన్నారు. 2024లో తిరిగి జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి కావడం ఖాయమని, ప్రతిపక్షాలు ఎన్ని కుట్రలు, కుంతంత్రాలు అడ్డుపడినా జగన్‌మోహన్‌రెడ్డి విజయాన్ని ఆపలేవని మలిశెట్టి వెంకటరమణ పునరుద్ఘాటించారు.

## చెర్లోపల్లి సహకార సంఘం సొసైటీని తనిఖీ చేసిన సిఈఓ రాజేంద్రకుమార్



సొసైటీ కార్యలయన్ని తనిఖీ చేస్తున్న సిఈఓరాజేంద్రకుమార్

ఒంటిమిట్ట, ఆగసు20, ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని ఒంటిమిట్టలో వున్న చెర్లోపల్లి సహకార సంఘం సొసైటీని కడప కోఆపరేటీవ్ సెంట్రల్ బ్యాంక్ సిఈఓ రాజేంద్రకుమార్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పలు రికార్డులను ఆయన పరిశీలించారు. ఆనంతరం ఒంటిమిట్టలోని ఏకశిలా రైతు కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. ఆంతకు మందుగా స్దానిక కోదండరామాలయాన్ని ఆయన సందర్శించారు. ఆసందర్భంగా ఆయన కోదండరామున్ని దర్శించుకోని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆనంతరం తీర్ధ ప్రాసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది రాజశేఖర్ తదితరులు పాల్గోన్నారు.

## సమస్యల నిలయంలో సగిలేరు గురుకుల పాఠశాల పట్టించుకోని అధికారులు



పోరుమామిళ్ళ, ఆగస్టు 20 ప్రభాతవార్త

కడప జిల్లా బి కోడూరు మండలంలోని సగిలేరు గురుకుల పాఠశాల సమస్యలకు నిలయంగా మారిందని ఎస్.ఎఫ్.ఐ జిల్లా సహాయ కార్యదర్శి వీరపోగు రవి పేర్కొన్నారు. ఆదివారం వారు పాఠశాలను సందర్శించి విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ సగిలేరు గురుకుల పాఠశాలలో 350 మంది విద్యార్థులు ఉండగా వారికి సరైన సదుపాయాలు కల్పించకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వారు పేర్కొన్నారు. పాఠశాలలో విద్యార్థులకు భోజనం సరిగా పెట్టడం లేదని విద్యార్థులు వాపోయారని వారు అన్నారు. మెనూ సక్రమంగా అమలు చేయడం లేదని విద్యార్థులు తెలిపారని వారు అన్నారు. అలాగే సరైనటువంటి గదులు గాని ఫ్యాన్లు, లైట్లు లేక విద్యార్థులు తీవ్ర అవస్థలకు గురవుతున్నారు. అలాగే రాత్రి వేళలో విద్యార్థులకు వాచ్మెన్ ఉన్నా కూడా భద్రత లేని పరిస్థితి ఉందని మరియు నీటి సమస్య చాలా దారుణంగా ఉందని కనీసం తాగదానికి నీళ్లు కూడా లేవని వారు తెలిపారు. ప్లేటు కడగడానికి శుక్రవారం వాటర్ కూడా లేక మెయిన్ రోడ్డుపై ఉన్న బోరింగ్ దగ్గరికి వెళ్లి విద్యార్థులు అందరూ కూడా తీవ్ర ఇబ్బంది పడుతున్నారని వారు అన్నారు. ఇంఛార్జిగా తెలుగు టీచర్ హౌస్ వార్డెన్‌గా ఉన్నప్పటికీ కూడా కనీసం వారి పట్ల ఎటువంటి చర్యలు తీసుకోకుండా బాధ్యతారహితంగా నడుచుకోవడం చాలా దారుణమని అన్నారు. ఈ సమస్యల మీద ఎన్నోసార్లు ప్రిన్సిపల్ నిరంజన్‌ని అడుగగా నాకు సంబంధం లేదు అని ఎంతో మంది అధికారులు జిల్లా కలెక్టర్ వచ్చినా కూడా వారే చూసి వెళ్ళిపోయారు ఎవరు కూడా పట్టించుకోలేదు అని నిర్లక్ష్యంగా సమాధానం ఇస్తున్నారని వారు తెలిపారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు ఈ సమస్యను పరిష్కారం చేయకపోతే మండల వ్యాప్తంగా జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఎఫ్.ఐ మండల నాయకులు రాహుల్, విష్ణు, వంశీ, రిషి, కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## నాగుల పూజ సర్వమంగళ కరం



గాలివీడు, ఆగస్టు 20,

ప్రభాతవార్త

నాగుల చవితి నాడు నాగుల పుట్టకు పూజలు చేసిన మహిళల కు సర్వ మంగళ కరమని వేదండితులు నాగఫణి కిషోర్ శర్మ పేర్కొన్నారు. ఆదివారం శ్రావణ మాసం శుద్ద చవితి పర్వ దినం రోజున మహిలలు వేకుజామునే ఉపవాస దీక్ష లతో నాగుల పుట్టకు పాలు పోసి ప్రత్యేక పూజలు చేశారు.ప్రతి ఏటా నాగుల చవితి పర్వ దినాన్ని హిందూ సనాతన సాంప్రదాయ ఆచారాల మేరకు భక్తి శ్రద్ధలతో పండుగ జరుపుకోన్నారు.